RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శుక్రవారం, జూలై 31, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 92 | పేజీలు: 8 | వెల : రూ.1



పేపర్ లీక్‌పై కేంద్రం ఉక్కుపాదం..

## రాజ్యసభలోనూ ఆమోదం పొందిన బిల్లు



# సిటీలో మరో 2 ఫ్లైఓవర్లు

హైదరాబాద్, జూలై 30, వాయిస్ టుడే : హైదరాబాద్ నగరవాసులకు ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి విముక్తి కల్పించేందుకు జీహెచ్‌ఎంసీ కీలక ప్రాజెక్టులను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముసారాంబాగ్ బ్రిడ్జి, సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణాలు తుది దశకు చేరుకోగా.. వచ్చే నెలలోనే ఇవి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. వీటితో పాటు నెక్లెస్ రోడ్- బేగంపేట్ ఆర్వోబీ, రసూల్‌పురా ఫ్లైఓవర్ వంటి కొత్త ప్రాజెక్టులకు కూడా రంగం సిద్ధమైంది. రూ.600 కోట్లకు పైగా అంచనా వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ కీలక ప్రాజెక్టులు పూర్తయితే నగరంలో రద్దీ ప్రాంతాల ప్రయాణం మరింత సులభం కానుంది. హైదరాబాద్ నగరంలో నగరంలోని వాహనదారులకు తీపి కబురు. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన కీలక ప్రాజెక్టులు తుది దశకు చేరుకున్నాయి. ఇప్పటికే నగరంలోని చాలా ప్రాంతాల్లో అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు, కొత్త స్కైవాక్‌లు అందుబాటులోకి రాగా.. రద్దీ ప్రాంతాల్లో రాకపోకలను సులువు చేసేలా నిర్మిస్తున్న రెండు ప్రధాన ప్రాజెక్టులు వచ్చే నెలలోనే

(మిగతా 2వ పేజీలో)

# భారీగా పెరిగిన బియ్యం ధరలు



హైదరాబాద్, జూలై 30, ( వాయిస్ టుడే) : తెలంగాణలో బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దేశ సగటుతో పోలిస్తే రాష్ట్రంలో ధరల పెరుగుదల మరింత ఎక్కువగా నమోదవుతోంది. ఈ పరిస్థితికి ఎల్‌నినో ప్రభావంతో పంట దిగుబడులపై నెలకొన్న ఆందోళనలు ఒక కారణమైతే,.. ప్రైవేటు వ్యాపారులు భారీగా బియ్యాన్ని నిల్వ చేయడం మరో ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం.. మే నుంచి జులై మధ్య దేశవ్యాప్తంగా బియ్యం రిటైల్ ధరలు సగటున 3.33 శాతం పెరిగాయి. అదే కాలంలో తెలంగాణలో మాత్రం 4.65 శాతం పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో బియ్యం సగటు రిటైల్ ధర కిలోకు రూ.52.67గా ఉండగా.. ఇది దేశ సగటుతో పోలిస్తే దాదాపు రూ.10 ఎక్కువ. ప్రముఖ రకాల సన్నబియ్యం ధరలు కిలోకు రూ.54 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు.. ఎల్‌నినో ప్రభావంతో పంటపై ఆందోళనలు నెలకొనడంతో ధరలు పెరిగాయని చెప్పారు. రానున్న నెలల్లో పంట బాగా వస్తే ధరలు మళ్లీ తగ్గే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. అయితే ధరల పెరుగుదలకు ఎల్‌నినో ఒక్కటే కారణం కాదని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం బాగానే ఉన్నందున సరఫరాలో పెద్ద అంతరాయం లేదన్నారు. అయినప్పటికీ ధరలు పెరగడానికి ప్రైవేటు వ్యాపారుల నిల్వలు కూడా ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పొందించిన పాలసీ పత్రం ప్రకారం.. భౌగోళిక-రాజకీయ అనిశ్చితులు, ఎరువులు-ఇంధన వ్యయాల పెరుగుదల, ఆసియా దేశాల్లో ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో బియ్యం ధరలు 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది.పాలసీ పత్రంలో మూడు రకాల పరిస్థితులను ప్రస్తావించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న రోజుల్లో బియ్యం ధరలు అకస్మాత్తుగా ఎగబాకే ప్రమాదం ఉందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం హెచ్చరించింది. ప్రస్తుతానికి మార్కెట్‌లో ధాన్యపు నిల్వలు తగినంతగా ఉన్నప్పటికీ.. భవిష్యత్తులో ఏర్పడే వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బియ్యం వ్యాపారాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉందని తాజా పాలసీ పత్రంలో స్పష్టం చేశారు. సెంటర్ ఫౌండింగ్ డైరెక్టర్ సమరేందు మొహంతి, పీజేటీఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం.. ఆసియాలోని ప్రధాన వరి సాగు ప్రాంతాలపై ఎల్ నినో ప్రభావం పడితే, దిగుమతి చేసుకునే దేశాలు ముందుగానే నిల్వలు పెంచుకోవడానికి మొగ్గు చూపుతాయి.దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా బియ్యం ధరలు యావరేజ్‌గా 30 నుంచి 50 శాతం వరకు

(మిగతా 2వ పేజీలో)




# రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది: కవిత

### మణుగూరు బొగ్గు బ్లాక్ వేలంపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలి విమర్శలు

హైదరాబాద్, జూలై 29 (వాయిస్ టుడే): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల వైఖరి వల్ల తెలంగాణకు గర్వకారణమైన సింగరేణి సంస్థ అస్తిత్వం, భవిష్యత్తు ప్రమాదంలో పడిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మణుగూరు పీకేవోసీపీ (PKOCP) బొగ్గు బ్లాక్‌ను బహిరంగ వేలం ద్వారా కేటాయించడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. బహిరంగ వేలం నిర్వహించకుండా నేరుగా సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలని పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ వాటిని పట్టించుకోకుండా వేలం నిర్వహించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆరోపించారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొంటుందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, మరోవైపు తెలంగాణ స్టేట్ జెన్‌కో (టీఎస్ జెన్‌కో)ను కూడా పోటీలోకి తీసుకురావడం అనుమానాలకు తావిస్తోందని

(మిగతా 2వ పేజీలో)

## ఫార్ములా-ఈ కేసు నేడు కోర్టుకు హాజరుకానున్న కేటీఆర్



ఏసీబీ ఛార్జ్‌షీట్‌లో ఏ-1 నిందితుడిగా కేటీఆర్

రూ. 55 కోట్లు అక్రమంగా మళ్లించారని ప్రధాన అభియోగం

కోర్టు వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు

## హైదరాబాద్‌లో వినాయక విగ్రహాల ఎత్తుపై పోలీసుల ఆంక్షలు



గతేడాది జరిగిన ప్రమాదాల నేపథ్యంలో తయారీదారులకు సీపీ సజ్జనార్ సూచనలు

విగ్రహాల ఎత్తు 16 అడుగులకు మించొద్దన్న సజ్జనార్

మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహించాలని కళాకారులకు పిలుపు

విగ్రహాల తరలింపునకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాల ఏర్పాటు

## గాజాలో హమాస్ నిరాయుధీకరణకు ఒప్పందం.. ట్రంప్ సంచలన ప్రకటన!

గాజాలో హమాస్ నిరాయుధీకరణకు ఒప్పందం కుదిరిందన్న ట్రంప్

దశలవారీగా ఇజ్రాయెల్ సేనల ఉపసంహరణకు అంగీకారం

'బోర్డ్ ఆఫ్ పీస్' ఆధ్వర్యంలో కొత్త పాలస్తీనా ప్రభుత్వం ఏర్పాటు

ట్రంప్ ప్రకటనపై హమాస్ నుంచి ఇంకా రాని స్పందన



# పేపర్ లీక్ ముఠాలను ఇక సహించేది లేదు..

### ఇన్‌స్టాలో మోదీ కొత్త సందేశం

**పేపర్ లీకులను అరికట్టే సవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం**

**స్వాగతించిన ప్రధాని నరేంద్ర మోదీ**

**పేపర్ లీక్ మాఫియాపై ఇక కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ**

**పరీక్షల వ్యవస్థను పటిష్ఠం చేయడానికి సంస్కరణలు చేపట్టినట్లు వెల్లడి**

**విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ**



పబ్లిక్ పరీక్షల్లో పేపర్ లీకులను అరికట్టే సవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ సందర్భంగా ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో విడుదల చేసిన ఆయన.. పేపర్ లీక్ మాఫియాపై ఇక కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలన్నీ పేపర్ లీకుల సమస్యను ఎదుర్కొన్నాయని మోదీ గుర్తుచేశారు. దీంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని అన్నారు. పరీక్షల వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే పలు సంస్కరణలు చేపట్టిందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో సాంకేతికత వినియోగాన్ని పెంచడం, వేగవంతమైన వ్యవస్థలను అమలు చేయడం, పారదర్శకతను బలోపేతం చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కొత్త చట్టంతో పేపర్ లీక్ ముఠాలపై మరిన్ని కఠిన చర్యలు తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే కఠిన శిక్ష: నారా లోకేశ్

**పరీక్షల అక్రమాల నిరోధక బిల్లుకు లోక్‌సభ ఆమోదం**

**ఈ సందర్భంగా విద్యార్థులకు నారా లోకేశ్ శుభాకాంక్షలు**

**విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే వారికి గట్టి హెచ్చరిక అని వ్యాఖ్య**

**నీట్ ఘటన తర్వాత కేంద్రం చేపట్టిన చర్యల ప్రస్తావన**

**బిల్లును స్వాగతించిన పవన్ కల్యాణ్**



ప్రభుత్వ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్‌ప్రాక్టీస్‌కు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు--2026 లోక్‌సభలో ఆమోదం పొందడంపై ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ చట్టం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే వారికి గట్టి హెచ్చరికగా నిలుస్తుందని చెప్పారు. పరీక్షల విశ్వసనీయతను కాపాడే దిశగా ఇది కీలక అడుగని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా వేదికగా

(మిగతా 2వ పేజీలో)

# ఐదు రోజుల పోరాటం విఫలం.. పెద్ది సుదర్శన్‌రెడ్డి కన్నుమూత


### బీఆర్ఎస్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి

**గుండెపోటుతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అస్తమయం**

**ఐదు రోజుల పాటు వెంటిలేటర్‌పై ఉన్నా ఫలించని చికిత్స**

**2018లో నర్సంపేట నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన సుదర్శన్‌రెడ్డి**

**సాధారణ రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగిన నేత**



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి (52) కన్నుమూశారు. గత ఐదు రోజులుగా గుండెపోటుతో సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన, గురువారం అర్ధరాత్రి 12.50 గంటలకు తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు అధికారికంగా ప్రకటించారు. ఆయన మరణవార్తతో బీఆర్ఎస్ శ్రేణుల్లో, నర్సంపేట నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ నెల 26న హనుమకొండలోని తన నివాసంలో ఉన్న సుదర్శన్‌రెడ్డికి ఛాతీలో తీవ్రమైన నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయన కార్డియాక్ అరెస్ట్‌కు గురైనట్లు వైద్యులు గుర్తించారు. సుమారు గంట పాటు శ్రమించి, తొమ్మిది సార్లు సీపీఆర్ చేసిన తర్వాత ఆయన గుండె తిరిగి స్పందించింది. దీంతో మెరుగైన చికిత్స కోసం వెంటనే సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రత్యేక వైద్య బృందం

(మిగతా 2వ పేజీలో)

వాయిస్

శుక్రవారం, జూలై 31, 2026

# సిటీలో మరో 2 ఫ్లైఓవర్లు

అందుబాటులోకి రానున్నాయి. మరో రెండు కొత్త ప్రాజెక్టులు సైతం త్వరలోనే పట్టాలెక్కనున్నాయి. ఇప్పటికే మూసారాంబాగ్ బ్రిడ్జి, సైదాబాద్ నుంచి సంతోష్‌నగర్ వైపు నిర్మించిన స్టీల్ బ్రిడ్జి పనులు చివరి దశకు చేరుకోగా, జీహెచ్‌ఎంసీ వీటిని ఆగస్టులోనే ప్రారంభించేందుకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది.కేవలం రూ.52 కోట్ల వ్యయంతో 6 లేన్లతో 220 మీటర్ల పొడవు, 20 మీటర్ల వెడల్పుతో అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్న మూసారాంబాగ్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే.. అంబర్‌పేట్ -- మలక్‌పేట్ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తొలగిపోనున్నాయి. అలాగే, చంచల్‌గూడ ప్రింటింగ్ ప్రెస్ నుంచి సంతోష్‌నగర్ వరకు రూ.620 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న భారీ స్టీల్ బ్రిడ్జి కోసం పాతబస్తీ ప్రజలు ఆరేండ్లుగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జికి సంబంధించి ర్యాంపులు, సైడ్ వాల్స్, విద్యుదీకరణ వంటి ఫినిషింగ్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. 3.32 కిలోమీటర్ల పొడవు, 85 పిల్లర్లతో రూపుదిద్దుకున్న ఈ స్టీల్ బ్రిడ్జి పూర్తయితే.. సైదాబాద్, సంతోష్‌నగర్, చంచల్‌గూడ, ఐఎస్ సదన్, చంపాపేట్ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తీరనున్నాయి.నగరంలో వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని జీహెచ్‌ఎంసీ కొత్తగా మరో రెండు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. రూ.152 కోట్ల వ్యయంతో నెక్లెస్ రోడ్ సంజీవయ్య పార్కు నుంచి బేగంపేట్ వరకు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రతిపాదించగా.. దీనికి జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ ఆర్వోబీ అందుబాటులోకి వస్తే ట్యాంక్ బండ్ మీదుగా బేగంపేట్ వైపు వెళ్లేవారి ప్రయాణం మరింత సులభం కానుంది. అంతేకాకుండా రసూల్‌పురాలో రూ.48.14 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు లేన్ల బయో డైవర్షనల్




ఫ్లైఓవర్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా ఇప్పటికే పూర్తయిందని, త్వరలోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే నిర్మించిన మూసారాంబాగ్ ఫ్లైఓవర్‌తో పాటు సైదాబాద్ స్టీల్ బ్రిడ్జితో పాటు కొత్త ఫ్లైఓవర్, ఆర్వోబీలు అందుబాటులోకి వస్తే వాహనదారుల ట్రాఫిక్ చిక్కులు తీరిపోనున్నాయి.

## హైదరాబాద్‌లో వినాయక విగ్రహాల ఎత్తుపై పోలీసుల ఆంక్షలు

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సైబరాబాద్ పోలీసులు పటిష్టమైన చర్యలు చేపడుతున్నారు. గత ఏడాది నిమజ్జనం సమయంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి విగ్రహాల ఎత్తు 16 అడుగులకు మించరాదని సీపీ వీసీ సజ్జనార్ విగ్రహ తయారీదారులకు స్పష్టం చేశారు. గురువారం బంజారాహిల్స్‌లోని కమిషనరేట్‌లో విగ్రహాల తయారీదారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ, గతేడాది కమిషనరేట్ పరిధిలో సుమారు 23 వేల విగ్రహాలను ప్రతిష్ఠించారని, వాటి రవాణా సమయంలో నాలుగు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. ఈసారి అటువంటి పొరపాట్లకు తావివ్వకుండా భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ధూల్‌పేట్, జల్పల్లి, మైలార్‌దేవ్‌పల్లి వంటి ప్రాంతాల నుంచి విగ్రహాలను నగరంలోకి తరలించేందుకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. కళాకారులు సామాజిక బాధ్యతతో మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహించాలని, భక్తులు కూడా సులభంగా నిమజ్జనం చేసే చిన్న విగ్రహాలను ఎంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విగ్రహాల లోడింగ్, అన్‌లోడింగ్ కోసం వాడే క్రేన్లు, రవాణా వాహనాలకు తప్పనిసరిగా సర్టిఫికేషన్ ఉండాలని, అనుభవజ్ఞులైన సిబ్బందితోనే వాటిని నడపాలని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### గాజాలో హమాస్ నిరాయుధీకరణకు ఒప్పందం.. ట్రంప్ సంచలన ప్రకటన!

గాజాలో శాంతి స్థాపన దిశగా ఒక చారిత్రక ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం సంచలన ప్రకటన చేశారు. గాజాలోని హమాస్‌తో పాటు ఇతర సాయుధ గ్రూపులను పూర్తిగా నిరాయుధీకరించేందుకు 'బోర్డ్ ఆఫ్ పీస్' ఈ ఒప్పందాన్ని సాధించిందని ఆయన తెలిపారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్ట్ చేశారు. ఇది శాశ్వత శాంతి, భద్రత దిశగా ఒక కీలక ముందడుగు అని ట్రంప్ అభివర్ణించారు. ఒప్పందం ప్రకారం, గాజాలో నిరాయుధీకరణ ప్రక్రియ పురోగమిస్తున్న కొద్దీ ఇజ్రాయెల్ దళాలు దశలవారీగా ఉపసంహరించుకుంటాయని ట్రంప్ వివరించారు. నిరాయుధీకరణ పూర్తయ్యాక, అంతర్జాతీయ స్థిరీకరణ దళం, కొత్తగా ఏర్పడనున్న పాలస్తీనా పోలీస్ దళంతో కలిసి గాజా భద్రతా బాధ్యతలను స్వీకరిస్తుందని తెలిపారు. "ఈ ఒప్పందంతో ఇజ్రాయెల్‌కు భద్రత లభిస్తుంది. గాజా ఇకపై ఉగ్రదాడులకు స్థావరంగా ఉండదు" అని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ద్వారా గాజాలో 'బోర్డ్ ఆఫ్ పీస్'తో కలిసి పనిచేసే కొత్త పాలస్తీనా ప్రభుత్వం ఏర్పడుతుందని ట్రంప్ పేర్కొన్నారు. గాజా ప్రజలకు సేవ చేసే ప్రభుత్వం చేతిలో పాలన ఉండాలన్నదే తమ లక్ష్యమని ట్రంప్ వెల్లడించారు. గాజా వివాదాన్ని ముగించేందుకు తాను ప్రతిపాదించిన "20-పాయింట్ల ప్రణాళిక"లో ఈ ఒప్పందం ఒక కీలక భాగమని ఆయన తెలిపారు. ఈ శాంతి చర్చల్లో మధ్యవర్తిత్వం వహించిన ఈజిప్ట్, ఖతార్, టర్కీ దేశాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అయితే, ట్రంప్ చేసిన ఈ ప్రకటనపై హమాస్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు, గాజాలో హింస ఇంకా కొనసాగుతోంది. గురువారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇద్దరు పిల్లలు సహా ఆరుగురు మరణించినట్లు పాలస్తీనా వైద్య అధికారులు తెలిపారు. గాజాలో యుద్ధానంతర పునర్నిర్మాణం, పాలన, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించడానికి 2026 ప్రారంభంలో ఏర్పాటైన ఒక అంతర్జాతీయ సంస్థే 'బోర్డ్ ఆఫ్ పీస్'. డొనాల్డ్ ట్రంప్ దీనికి వ్యవస్థాపక ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సంస్థ, గాజా పాలన కోసం ఏర్పాటైన జాతీయ కమిటీతో, భద్రత కోసం తాత్కాలిక అంతర్జాతీయ స్థిరీకరణ దళంతో కలిసి పనిచేస్తుంది. అక్టోబర్ 7న గాజా నుంచి మొదలైన ముప్పు పునరావృతం కాకుండా చూడటమే ఈ ఒప్పందం లక్ష్యమని ట్రంప్ పేర్కొన్నారు.

## పరీక్షా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి

### ప్రజా పరీక్షల సవరణ బిల్లుకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు: రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



న్యూఢిల్లీ, జూలై 30 (వాయిస్ టుడే):లి ప్రజా పరీక్షలు (అక్రమ మార్గాల నివారణ) సవరణ బిల్లు--2026కు భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు లివద్దిరాజు రవిచంద్రలి తెలిపారు. అయితే శిక్షలు పెంచడం మాత్రమే సరిపోదని, ప్రశ్నాపత్రాల లీకేజీలు జరగకుండా అత్యాధునిక సాంకేతిక భద్రతా వ్యవస్థలను అమలు చేయడమే శాశ్వత పరిష్కారమని స్పష్టం చేశారు. గురువారం రాజ్యసభలో బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, పరీక్ష అనేది కేవలం ఒక ప్రశ్నాపత్రం కాదని, అది ఒక విద్యార్థి జీవిత లక్ష్యం, ఒక కుటుంబం ఎన్నేళ్ల కష్టం, ఒక తల్లి కన్నీరు, ఒక తండ్రి చెమట, ఒక యువకుడి భవిష్యత్తు అని అన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీలు చట్ట ఉల్లంఘన మాత్రమే కాకుండా దేశ యువత విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలని వ్యాఖ్యానించారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ అనంతరం 20 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు దేశాన్ని కలచివేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం, కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ లీకేజీకి వ్యతిరేకంగా జరిగిన విద్యార్థుల ఉద్యమానికి బీఆర్ఎస్ సంఘీభావం తెలిపిందని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లికే.టి. రామారావులి కూడా విద్యార్థులతో కలిసి నిరసనలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ప్రజా పరీక్షల సవరణ బిల్లులో శిక్షలు పెంచడం, ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయడం, రెండు నెలల్లో దర్యాప్తు, మూడు నెలల్లో విచారణ పూర్తి చేయడం, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, అక్రమాలకు పాల్పడిన సంస్థలను ఎనిమిదేళ్ల వరకు డీబార్ చేయడం వంటి నిబంధనలను బీఆర్ఎస్ స్వాగతిస్తోందన్నారు. అయితే, పేపర్ లీక్ జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడంపై మాత్రమే కాకుండా, లీకేజీలు జరగకుండా నిరోధించే వ్యవస్థపై కూడా సమాన దృష్టి పెట్టాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ, ఎన్‌క్రిప్టెడ్ డిజిటల్ ట్రాన్స్‌మిషన్, బయోమెట్రిక్ యాక్సెస్, జియో-ట్యాగింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పర్యవేక్షణ, స్వతంత్ర సైబర్ సెక్యూరిటీ ఆడిట్లను అన్ని పరీక్షల్లో తప్పనిసరి చేయాలని కోరారు. పేపర్ లీక్‌లలో విద్యార్థులే నష్టపోతున్నారని, కానీ భద్రతా లోపాలకు కారణమైన అధికారులు చాలా సందర్భాల్లో బాధ్యత వహించడం లేదన్నారు. అందువల్ల ఈ చట్టంలో అధికారుల పరిపాలనా బాధ్యతను కూడా స్పష్టంగా పేర్కొని, నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దేశానికి కేవలం కొత్త శిక్షలు కాకుండా లి"జాతీయ పరీక్షల సమగ్రత విధానం"లి అవసరమని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అన్ని పరీక్షా సంస్థలకు ఒకే విధమైన భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను మరింత పెంచాలని అన్నారు. పరీక్షల ఫలితాలు నెలల తరబడి ఆలస్యం కాకుండా చూడాలని, ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను సకాలంలో భర్తీ చేయాలని సూచించారు. పేపర్ లీక్ ఎంత ప్రమాదకరమో, ఉద్యోగాల భర్తీలో జాప్యం కూడా అంతే ప్రమాదకరమని అన్నారు. పరీక్షలు రద్దయినప్పుడు విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నందున వారికి ప్రత్యేక కౌన్సెలింగ్, మానసిక ఆరోగ్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. చట్టాన్ని బలపరచడం మంచి విషయమే అయినప్పటికీ, పరీక్షా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే అసలు లక్ష్యమని పేర్కొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, నిజాయితీగా చదివే ఒక్క విద్యార్థి కూడా వ్యవస్థ వైఫల్యానికి బలికాకూడదని స్పష్టం చేశారు.

# సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి

### సీపీఎస్ ఉద్యోగుల జనచైతన్య యాత్రకు మాజీ మంత్రి హరీశ్ రావు సంఘీభావం

సిద్దిపేట, జూలై 30 (వాయిస్ టుడే):లి సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో సీపీఎస్ ఉద్యోగులు నిర్వహించిన లిజనచైతన్య యాత్రలి నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి లిహరీశ్ రావులి హాజరై సంఘీభావం తెలిపారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఓపీఎస్ సాధన కోసం పోరాడుతున్న ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు దేవరాజు క్యాంప్ కార్యాలయానికి వచ్చి వినతిపత్రం ఇస్తామని చెప్పినా, ఉద్యోగుల పోరాటానికి మద్దతుగా తానే స్వయంగా వారి వద్దకు వచ్చానని హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని ఉద్యోగులు కోరడం



న్యాయమైన డిమాండ్ అని పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తే ఓపీఎస్ అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ప్రభుత్వం ఏర్పడి 32 నెలలు గడిచినా హామీ నెరవేర్చలేదని విమర్శించారు. ఆరు నెలల్లో పీఆర్సీ, పెండింగ్ డీఏల చెల్లింపు, మెరుగైన ఈహెచ్ఎస్ పాలసీ, ఓపీఎస్ అమలు వంటి హామీలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, అలాంటి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఓపీఎస్ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అవసరమైతే సభను స్తంభింపజేసైనా ఉద్యోగుల తరఫున పోరాడుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు అక్రమ కేసులు, విచారణల పేరుతో భయపెడుతోందని ఆరోపించారు. ఉద్యోగులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, వారి సమస్యలపై బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ డబ్బులను కూడా ప్రభుత్వం సకాలంలో చెల్లించలేదని, అసెంబ్లీలో ప్రశ్నించిన తర్వాతే చెల్లింపులు ప్రారంభించిందని హరీశ్ రావు విమర్శించారు. విద్యాశాఖపై కూడా ప్రభుత్వ తీరును ఆయన తప్పుబట్టారు. పాఠశాలల్లో గ్రాంట్లు లేకపోవడం, స్కావెంజర్లకు జీతాల బకాయిలు ఉండటం, విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ ఆలస్యం కావడం, మన ఊరు--మన బడి కార్యక్రమాన్ని నిలిపివేయడం వంటి సమస్యలను ప్రస్తావించారు. మధ్యాహ్న భోజన పథకం, ఫీజు రీయింబర్స్‌మెంట్, డీఎస్సీ నియామకాలు వంటి అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులపై సీఎం చేసిన వ్యాఖ్యలు బాధాకరమని, వాటిని వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ, జిల్లా అధ్యక్షుడు దేవరాజు, ప్రధాన కార్యదర్శి శశికుమార్, రఘురామ, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్ములా-ఈ కేసు: నేడు కోర్టుకు హాజరుకానున్న కేటీఆర్

### ఏసీబీ ఛార్జ్‌షీట్‌లో ఏ-1 నిందితుడిగా కేటీఆర్

### రూ. 55 కోట్లు అక్రమంగా మళ్లించారని ప్రధాన అభియోగం

### కోర్టు వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ-1 నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.తారక రామారావు (కేటీఆర్) శుక్రవారం ఉదయం నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు ముందు హాజరుకానున్నారు. కోర్టు జారీ చేసిన సమన్ల మేరకు ఆయన విచారణకు వ్యక్తిగతంగా హాజరుకానున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా-ఈ రేస్ నిర్వహణలో భారీగా ఆర్థిక అక్రమాలు జరిగాయని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు నమోదు చేసింది. మంత్రివర్గ అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా హెచ్ఎండీఏ నిధుల నుంచి రూ. 55 కోట్లను లండన్‌కు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థకు అక్రమంగా బదిలీ చేశారని ఏసీబీ ప్రధానంగా ఆరోపిస్తోంది. అధికారులపై కేటీఆర్ ఒత్తిడి తెచ్చి ఈ నిధులు మళ్లించేలా చేశారని ఏసీబీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ-1గా పేర్కొన్న ఏసీబీ, ఆయనతో పాటు నాటి పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి సహా మరికొందరిపై అభియోగాలు మోపింది. విచారణలో భాగంగా చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసేందుకు నిందితులంతా కోర్టుకు హాజరుకావాల్సి ఉంది. ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టులు జరగనందున, కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది: కవిత

కవిత పేర్కొన్నారు. బొగ్గు తవ్వకాలలో శతాబ్దకాల అనుభవం ఉన్న సింగరేణికి పోటీగా ఎలాంటి అనుభవం లేని టీఎస్ జెన్‌కోను రంగంలోకి దింపడం వెనుక ఉద్దేశం ఏమిటో ముఖ్యమంత్రి రేవంత్ ప్రజలకు వివరించాలని ఆమె డిమాండ్ చేశారు. టీఎస్ జెన్‌కో పేరుతో బొగ్గు బ్లాకులను దక్కించుకుని, అనంతరం అనుభవం లేదనే కారణంతో వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని కవిత ఆరోపించారు. ఇది సింగరేణి సంస్థ ప్రయోజనాలకు విరుద్ధమని ఆమె అన్నారు. సింగరేణి అభివృద్ధిపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, వేలం ప్రక్రియను పక్కనబెట్టి బొగ్గు బ్లాకులను నేరుగా సింగరేణి సంస్థకే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ జెన్‌కోను ఈ వేలం ప్రక్రియ నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు.

## భారీగా పెరిగిన బియ్యం ధరలు

పెరిగే అవకాశం ఉందని అధ్యయనం అంచనా వేసింది. ఉత్పత్తి స్థిరంగా ఉండి, ప్రభుత్వాలు ఎగుమతి ఆంక్షలు విధించకపోతే, ఆందోళన కొనుగోళ్లు లేకపోతే ధరలు కేవలం 10 నుంచి 20 శాతం వరకు మాత్రమే పెరుగుతాయన్నారు. మధ్యస్థ ఉత్పత్తి నష్టాలు, ఆగ్నేయాసియా దేశాలు ముందు జాగ్రత్త చర్యగా నిల్వలు పెంచుకోవడం వల్ల ధరలు 30 నుంచి 50 శాతం వరకు ఎగిసే అవకాశం ఉందని చెప్పారు. తీవ్రమైన ఉత్పత్తి నష్టాలు, విస్తృతమైన ఎగుమతి నిషేధాలు, పానిక్ బైయింగ్ చోటు చేసుకుంటే మాత్రం గ్లోబల్ మార్కెట్‌లో బియ్యం ధరలు ఇప్పుడున్న ధరలకు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రపంచ బియ్యం మార్కెట్‌ను స్థిరీకరించడంలో భారత్ పాత్ర అత్యంత కీలమని అధ్యయనం స్పష్టం చేసింది. ఉత్పత్తి, ఎగుమతులు, ప్రభుత్వ ఆహార ధాన్యాల నిల్వల్లో భారత్ అగ్రగామిగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. అయితే, దేశీయ అవసరాలరీత్యా భారత్ మళ్లీ ఎగుమతులపై ఆంక్షలు విధిస్తే.. అది అంతర్జాతీయ మార్కెట్లో ధరల పెరుగుదలను మరింత వేగవంతం చేస్తుందని హెచ్చరించారు. ఎలాంటి సంక్షోభాలనైనా ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సహకారం, పారదర్శకమైన వాణిజ్య విధానాలు, ఎప్పటికప్పుడు సరైన మార్కెట్ సమాచారం అందుబాటులో ఉండటం చాలా అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే నిత్యవసర ధరలు ఆకాశన్నంటుతున్న తరుణంలో ఇప్పుడు బియ్యం ధరలు కూడా పెరిగితే సామాన్యుల జీవనం కష్టతరమవుతుందని అంటున్నారు. ఇలా అయితే జీవించటం కష్టమేనని అంటున్నారు. పంట ఉత్పత్తి సాధారణంగా ఉండి, భారీ కొనుగోళ్లు జరగకపోతే ధరలు 10-20 శాతం వరకు మాత్రమే పెరగొచ్చని పేర్కొంది. అయితే ప్రస్తుతం ఎక్కువ అవకాశాలు ఉన్న పరిస్థితిలో.. మోస్తరు దిగుబడి తగ్గుదల, నిల్వల పెరుగుదల కారణంగా ధరలు 30-50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఒకవేళ ఎగుమతి ఆంక్షలు, భయంతో భారీ కొనుగోళ్లు జరిగితే ప్రపంచ బియ్యం ధరలు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రానున్న ఖరీఫ్ పంట ఆశించిన స్థాయిలో వస్తే బియ్యం ధరలు క్రమంగా తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు భావిస్తున్నారు. అయితే ఎల్‌నినో ప్రభావం కొనసాగడం, నిల్వలు పెరగడం వంటి అంశాలు కొనసాగితే వినియోగదారులపై ధరల భారం మరింత పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే కఠిన శిక్ష: నారా లోకేశ్

స్పందించిన లోకేశ్.. ప్రశ్నపత్రాల లీకేజీలు, పరీక్షల మోసాలకు పాల్పడే వారిపై ఇక కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. చట్టపరమైన చర్యలతో పాటు పరీక్షల వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టిందని తెలిపారు. యువత భవిష్యత్తు రాజకీయాలకు అతీతమని, ప్రతిభ, పారదర్శకత, సమాన అవకాశాలే ఎప్పుడూ గెలవాలని ఆకాంక్షించారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వేగంగా స్పందించిందని లోకేశ్ అన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షను తిరిగి సమయానికి నిర్వహించి, లక్షలాది మంది విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా కాకుండా కాపాడిందని గుర్తుచేశారు. విద్యార్థుల భవిష్యత్తును రక్షించడంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. ఇదే అంశంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా స్పందించారు. ఈ బిల్లు లక్షలాది మంది విద్యార్థుల ఆశయాలను కాపాడే కీలక చట్టమని చెప్పారు. పరీక్షల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే నిర్ణయమిదని అభిప్రాయపడ్డారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ)లో సమగ్ర సంస్కరణల కోసం నందన్ నీలేకని నేతృత్వంలో ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్‌ను కేంద్రం ఏర్పాటు చేయడం కూడా కీలక చర్యగా పేర్కొన్నారు.

## ఐదు రోజుల పోరాటం విఫలం.. పెద్ది సుదర్శన్‌రెడ్డి కన్నుమూత

ఆయనను వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స ప్రారంభించింది. అయితే, సుదీర్ఘకాలం స్పృహలోకి రాకపోవడంతో నాడీ సంబంధిత స్పందన కనిపించలేదు. ఆక్సిజన్ సరఫరాలో అంతరాయం కారణంగా మెదడుకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు ఈసీజీ, బ్రెయిన్ ఎంఆర్ఐ పరీక్షల్లో తేలిందని వైద్యులు తెలిపారు. ఐదు రోజులుగా మృత్యువుతో పోరాడిన ఆయన చివరకు కన్నుమూశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో 1974 ఆగస్టు 6న ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన సుదర్శన్‌రెడ్డి, రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. తొలుత కాంగ్రెస్‌లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన, 2001లో టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్)లో చేరారు. అదే ఏడాది నల్లబెల్లి జడ్పీటీసీగా గెలుపొందారు. 2015లో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం 2018 శాసనసభ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టారు.

# నియోజకవర్గంలో పార్టీలకతీతంగా బోనల పండుగలు జరగాలి: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



జూబ్లీహిల్స్ 30 జూలై (వాయిస్ టుడే ): ఆషాఢ మాస-2026 బోనాల మహోత్సవాల సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రసిద్ధ దేవాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం లిప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన రూ.53 లక్షల విలువైన 96 ఆర్థిక సహాయ చెక్కులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ గారులి నేడు ఆలయ కమిటీ సభ్యులకు పంపిణీ చేశారు. శ్రీనగర్ కాలనీ డివిజన్‌లోని శ్రీ సత్యసాయి కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, లిగత పాలకులు దేవాలయల పైన రాజకీయాలు చేశారు.. మనం అలాంటి నీచ సంస్కృతి కి తావులేకుండా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోనాల పండుగలను పార్టీలకతీతంగా, భక్తి శ్రద్ధలతో, సామరస్య వాతావరణంలోలి ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు..బినియోజకవర్గంలో ఇంకా లిప్రభుత్వ గుర్తింపు పొందని దేవాలయాలను తన దృష్టికి తీసుకువస్తే, సొంత ఖర్చులతో వాటి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయిస్తాననిలి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ , ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో ప్రత్యేకంగా చర్చించి, లిజూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని దేవాలయాలకు మరింత అధిక నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తాననిలి తెలిపారు.

బోనాల జాతరలు జరిగే లిప్రతి ఆలయం వద్ద మున్సిపల్, పోలీసు, విద్యుత్, జలమండలి, పారిశుద్ధ్య తదితరలి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు..రాష్ట్ర అభివృద్ధితో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక ఉత్సవాలకు ప్రాధాన్యతనిస్తూ దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తుండటంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని పేర్కొన్న ఎమ్మెల్యే, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద వృద్ధి చెందాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, అమ్మవారి ఆశీస్సులు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరిపైలి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు విఠలయ్య , శ్రీదేవి. ఈవో శ్రీనివాస శర్మ , వివిధ డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## 40 ఏళ్ల నిరంతర సేవలకు ఘన సన్మానం

### ఈఎస్ఐ అధికారి జై సద్గుణ రెడ్డి పదవీ విరమణ

### బి టీఎన్జీవో ఆధ్వర్యంలో సన్మాన సభ

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వైద్యాధికారుల ప్రశంసలు

నాచారం (వాయిస్ టుడే):నాచారం ఈఎస్ఐ ఆసుపత్రిలో సుమారు 40 సంవత్సరాలపాటు వివిధ హోదాల్లో సేవలందించి ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పదవీ విరమణ పొందిన జై సద్గుణ రెడ్డికి టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘన సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, జై సద్గుణ రెడ్డి తన ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో విధులు నిర్వర్తించి సహోద్యోగులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మజ, టీఎన్జీవో హైదరాబాద్ యూనిట్ అధ్యక్షుడు కోలా వాసు, ప్రధాన కార్యదర్శి జాఫీతో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. వారు జై సద్గుణ రెడ్డిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. వక్తలు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలపాటు ఈఎస్ఐ ఆసుపత్రి అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం జై సద్గుణ రెడ్డి తన ఉద్యోగ జీవితంలో సహకరించిన అధికారులు, సహోద్యోగులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని సభలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు.

## గోరింటాకు వేడుక



యాదగిరిగుట్ట (వాయిస్ టుడే) : మహిళలకు ప్రకృతి ప్రసాదించిన గోరింటాకు ఆషాడ మాసంలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి ప్రకృతి ప్రసాదించిన ఆకు ఈ గోరింటాకు అని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మెన్ గుండ్లపల్లి వాణి అన్నారు. ఆషాడ మాసం పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయము ఆవరణలో మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ మహిళా కౌన్సిలర్లు కో ఆప్షన్స్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది తో కలిసి అందరూ చేతులకు గోరింటాకు పెట్టుకొని గోరింటాకు ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోరింటాకు వేడుకలు అదృష్టం తో పాటు ఆరోగ్యకరమని మరియు కుల మతాలకు అతీతంగా జరుపుకునే వేడుకని అన్నారు. ఆషాడం వచ్చిందంటే చాలు ప్రతి ఒక్కరికి గోరింటాకు గుర్తుకు వస్తుందని దీంతో ఇంటింటా గోరింటాకు సందడి నెలకొన్నదని తెలిపారు. మహిళల జీవితాలతో ముడిపడి ఉన్న గోరింటాకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని అక్కా చెల్లెల బంధాన్ని, మహిళల అనుబంధాని అతివల చేతుల అందాన్ని మరింత పెంచడంతోపాటు ఆరోగ్య సమస్యలకు చెక్కు పెట్టడంలో ఈ గోరింటాకు ప్రత్యేకత ఉందన్నారు. ఆనాటి నుంచి వస్తున్న తెలంగాణ సంప్రదాయాల ఆచార వ్యవహారాలు భావితరాలకు తెలియజేయడానికి గోరింటాకు ఇందుకు నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బరిగే రమ్య , కౌన్సిలర్లు కాటబత్తిని స్వప్న, పెలిమెల్లి లావణ్య , బోడ రాదా, కో ఆప్షన్ సభ్యులు గౌలికార్ అరుణ, బండి జంగమ్మ, ఎండి రహిమ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక ఓటర్ల సవరణలో వివరాలను నమోదు చేసుకున్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జూలై 30(వాయిస్ టుడే) : ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం (SIR)లో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వారి సొంత గ్రామం గాజులరామారం లో ఓటరు వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నింపి సంబంధిత బిఎల్వో (BLOS) అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పిలుపునిస్తూ, ప్రతి ఓటరు తమ ఓటరు వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో సక్రమంగా నింపి, సంబంధిత అధికారులకు అందజేయాలని కోరారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఓటు విలువైనది... ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

### MDR కొ ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్



పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్చెరు నియోజకవర్గంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమంపై GMR ఫంక్షన్ హాల్ లో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో BRS రాష్ట్ర నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేలోపు ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ముస్లిం, క్రిస్టియన్, మిల్లర్స్, సెంట్రింగ్ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు వివిధ సామాజిక వర్గాల నాయకులతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కల్పించేందుకు పలు సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి కాలనీ, ప్రతి వీధి, ప్రతి ప్రార్థనా స్థలంలో ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తూ, పటాన్చెరు నియోజకవర్గాన్ని అత్యధిక నమోదు సాధించిన ప్రాంతంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కుత్బుల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతన బోర్‌వెల్ ప్రారంభోత్సవం



కుత్బుల్లాపూర్ జులై 30(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ (కుత్బుల్లాపూర్ డివిజన్) పరిధిలోని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీ లాడ్స్ (MPLADS) నిధుల ద్వారా మంజూరైన నూతన బోర్‌వెల్‌ను నేడు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛమైన నీటి సౌకర్యం కల్పించేందుకు ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ బోర్‌వెల్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి స్వచ్ఛమైన నీటి సౌకర్యం అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, ప్రవీణ్ గౌడ్, సతీష్ చక్రవర్తి, బాలరాజు, నాగదీప్ గౌడ్, పద్మా రెడ్డి, బాబి నీల, లక్ష్మి, పాపయ్య దొర, అంజయ్య, వీరేశం, దీపిక, వెంకటేశ్వరన్, రాజు, మహేష్, అభిద్, శ్రీకాంత్, తేజ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయండి

### బల్దియా పరిధిలో పటాన్చెరును ప్రథమ స్థానంలో నిలుపుదాం..

### మన ఓటు.. మన హక్కు..

### పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు (వాయిస్ టుడే): కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ముగియడానికి మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉందని.. ఎస్ఐఆర్ లో తమ ఓటు వివరాలు నమోదు చేయించుకుని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ లో పాల్గొని..పూర్తి వివరాలు అందించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని.. ప్రతి ఓటుకు దేశం, రాష్ట్రం, నియోజకవర్గ అభివృద్ధి నిర్ణయించే శక్తి ఉంటుందని అన్నారు. పటాన్ చెరు పట్టణ జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నియోజకవర్గస్థాయి ముస్లింలు, క్రిస్టియన్లు, మిల్లర్స్, సెంట్రింగ్ అసోసియేషన్ సభ్యులకు ఎస్ ఐ ఆర్ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 రోజులుగా ఎస్ఐఆర్ అంశంపై నియోజకవర్గ వ్యాప్తంగా సమావేశాలు, సదస్సులతో పాటు వివిధ మాధ్యమాల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జూలై 30వ తేదీ ఉదయం 10:00 గంటల వరకు నియోజకవర్గం వ్యాప్తంగా 63.27 శాతం మాత్రమే నమోదు కావడం జరిగిందని తెలిపారు. బి ఎల్ వోల ద్వారా దరఖాస్తులు స్వీకరించి.. తిరిగి ఇవ్వకుండా ఉన్న ప్రతి ఓటరు వెంటనే వాటిని సమర్పించాలని కోరారు.

ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన బలమైన ఆయుధం ఓటు హక్కు అని.. దీనిని నిర్లక్ష్యం చేయడం అంటే మన బంగారు భవిష్యత్తును చీకటిమయం చేసుకోవడమేనని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఓటు అత్యంత కీలకమని.. స్థానికంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని.. నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ప్రార్థన స్థలాలలో రాబోయే నాలుగు రోజులపాటు విస్తృతంగా అవగాహన కల్పించలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మత, కుల సంఘాల పెద్దలు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్ ఆర్థిక సహకారం అందించిన మాద్రి పృథ్వీరాజ్



పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్చెరు మండల పరిధిలోని భానూర్ సమీపంలో గుర్తు తెలియని ఓ మగ అనాథ మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. మృతుడి వివరాలు ఏవీ తెలియకపోవడంతో, మానవత్వాన్ని చాటుతూ MDR ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ మృతదేహానికి గౌరవ ప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాద్రి పృథ్వీరాజ్ ఆర్థిక సహకారం అందించి, అనాథలకు కూడా చివరి వీడ్కోలు గౌరవంగా ఉండాలనే సందేశాన్ని మరోసారి చాటిచెప్పారు. జీవితంలో సేవ... చివరి ప్రయాణంలోనూ గౌరవం, అనే లక్ష్యంతో వీణ= ఫౌండేషన్ తన మానవతా సేవలను నిరంతరం కొనసాగిస్తోంది.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ

### 12 ఏళ్లగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం



పటాన్ చెరు (వాయిస్ టుడే): సమాజ సేవ, సుస్థిర అభివృద్ధి పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్లాస్ మేట్ నోట్ బుక్ లు, క్రేయాన్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్టేషనరీ కిట్లతో పాటు భోజనం ప్లేట్లను పంపిణీ చేసింది. చుట్టుపక్కల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యా అవసరాలకు మద్దతుగా, గత 12 సంవత్సరాలుగా గీతం నిరంతరం నిర్వహిస్తున్న సుదీర్ఘకాల అవుట్-రీచ్ కార్యక్రమంలో ఇది ఒక భాగం. ఈ పంపిణీ కార్యక్రమం, 'వ్యర్థాల నుంచి సంపద' (ఔఘ్శ్రీష్ట్ర శీబ్ శీట ఔర్వ - ఔశీఔ) అనే నినాదంతో గీతం చేపడుతున్న సుస్థిరతా ప్రయత్నం. ఈ కార్యక్రమం ద్వారా, గీతం విద్యార్థులు ఆతిథ్య విభాగం సహకారంతో ప్రాంగణం నుంచి చదివేసిన వార్తాపత్రికలు, పాత రికార్డులు, పుస్తకాలు, ఇతర పునర్వినియోగ కాగితపు సామగ్రిని సేకరిస్తారు. ఈ సామగ్రిని రీసైక్లింగ్ కోసం ఐటీసీ పేపర్ బోర్డ్స్ అండ్ స్పెషాలిటీ పేపర్స్ విభాగానికి అప్పగిస్తారు. ప్రతిఫలంగా, ఐటీసీ క్లాస్ మేట్ విద్యా ఉత్పత్తులను అందిస్తుంది. వీటిని పేద విద్యార్థులకు పంపిణీ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత రెండింటినీ గీతం ప్రోత్సహిస్తోంది. ఈ విద్యా కిట్లను గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్రకుమార్, గీతం పూర్వ విద్యార్థి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనూజ్ తదితరులు పంపిణీ చేయగా, ఇ-క్లబ్ చైర్మన్ మాధవ్ భాస్కర్, ఇ-క్లబ్ సభ్యులు సహకరించారు. విద్యార్థులు నోట్ బుక్ లు, స్టేషనరీ కిట్లను ఎంతో ఉత్సాహంగా స్వీకరించి, చిరునవ్వులతో, హృదయపూర్వక కృతజ్ఞతతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు గీతం, ఐటీసీ అందిస్తున్న నిరంతర మద్దతు, సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంపై శాశ్వత సానుకూల ప్రభావాన్ని సృష్టించే కార్యక్రమాల ద్వారా నాణ్యమైన విద్య, పర్యావరణ సుస్థిరత, అర్థవంతమైన సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి గీతం కట్టుబడి ఉందని చెప్పారు.

వాయిస్

హైదరాబాద్
శుక్రవారం 31 జూలై 2026



## "నిస్సహాయ వృద్ధురాలి జీవితంలో వినిపించిన ఆశ... వడ్డేపల్లి రాజేశ్వరరావు సేవాభావం"

కూకట్‌పల్లి: జులై 30(వాయిస్ టుడే): మానవత్వానికి నిదర్శనంగా రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మరోసారి నిలిచారు. కూకట్‌పల్లి వెంకటేశ్వర నగర్‌కు చెందిన 80 ఏళ్ల వృద్ధురాలు వీరమ్మ రెండు చెవులు వినిపించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తుండగా, తన కుమార్తె సహాయంతో రాజేశ్వరరావు ని ఆశ్రయించారు. వృద్ధురాలి పరిస్థితిని తెలుసుకున్న రాజేశ్వరరావు ఆమెకు ధైర్యం చెబుతూ, "అవ్వా... బాధపడకు. నేను నీ కొడుకు లాంటివాడిని" అంటూ మనోధైర్యం నింపారు. అనంతరం ఆమెను సంబంధిత వైద్యుల వద్దకు తీసుకెళ్లి అవసరమైన వైద్య పరీక్షలు చేయించి, వినికిడి సమస్యకు అవసరమైన హియరింగ్ ఎయిడ్‌ను అందజేశారు. హియరింగ్ ఎయిడ్ అందుకున్న అనంతరం భావోద్వేగానికి లోనైన వీరమ్మ, "నా కష్టం తీర్చిన భగవంతుడు నువ్వేనయ్యా" అంటూ రాజేశ్వరరావు కి కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, "నీకు ఎవరూ లేరని బాధపడకు అవ్వా... నేనున్నాను. ఏ కష్టం వచ్చినా ధైర్యంగా చెప్పు. నీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. నిస్సహాయ వృద్ధురాలి సమస్యను గుర్తించి, సకాలంలో స్పందించి వినికిడి పరికరం అందించిన రాజేశ్వరరావు సేవా భావాన్ని స్థానికులు అభినందించారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.




## పట్నం రుక్కమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన బండి రమేష్.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

కూకట్ పల్లి : జులై 30(వాయిస్ టుడే): శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిల మాతృమూర్తి పట్నం రుక్కమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ శుక్రవారం షాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లి రుక్కమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ పట్నం కుటుంబ సభ్యులను పరామర్శించి, రుక్కమ్మ మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం, మనోబలాన్ని కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పుష్పా రెడ్డి, గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు, మస్తాన్ రెడ్డి, శ్రీనివాస్ బాబు, రంగమోహన్, నారాయణ తదితరులు పాల్గొని శ్రీమతి పట్నం రుక్కమ్మ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.



## టీడబ్ల్యూజెఎఫ్ కూకట్‌పల్లి నూతన కార్యవర్గ సభ్యుల సమావేశం

### జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాం: ఎర్ర యాకయ్య

కూకట్ పల్లి: జూలై 30 (వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ ప్రాంతంలోనీ వడ్డేపల్లి కమలమ్మ భవనంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కూకట్పల్లి కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజెఎఫ్ కూకట్పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం, జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్, ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణం, అక్రిడేషన్ కార్స్, హెల్త్ కార్డ్స్ సంబంధించిన అంశాలపైన నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కృషి చేస్తుందని అన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం ఆరోగ్య భీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి, ఆ దిశగా నూతన కార్యవర్గం కృషి చేస్తుందని మాట్లాడారు. అదేవిధంగా జిల్లా కార్యవర్గ సమావేశాలను క్రమం తప్పకుండా ప్రతీ నెల నిర్వహిస్తూ స్థానిక జర్నలిస్టుల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతీ జర్నలిస్టులకు యూనియన్ నుండి గుర్తింపు కార్డులతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం, కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, మేడ్చల్ జిల్లా ఈసీ మెంబర్ కొండల్ రెడ్డి, టిడబ్ల్యూజేఎఫ్ కూకట్పల్లి జనరల్ సెక్రటరీ నాగుల అంజిబాబు, ఈసీ మెంబర్స్ సుజాత, నవీన్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# 277వ డివిజన్ మహాదేవపురంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జులై 30(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి కృషితో, సీఎంసీ స్పెషల్ ఫండ్ ద్వారా రూ.40 లక్షలు మరియు రూ.68 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో 277వ డివిజన్ పరిధిలోని మహాదేవపురం కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. మహాదేవపురం కాలనీలోని ౘా, ఐ, వీ, ఔ మరియు ౚ బ్లాక్‌లతో పాటు ఫేజ్--2 పరిధిలోని పలు ప్రాంతాల్లో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన రహదారుల నిర్మాణం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి కాలనీ అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మహాదేవపురం కాలనీ అభివృద్ధికి విశేష కృషి చేసి సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి కాలనీ వాసులు, వెల్ఫేర్ సొసైటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహాదేవపురం 277వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, స్టేట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ అంజలి యాదవ్, మహాదేవపురం కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కే. వెంకటరెడ్డి, ప్రసాద్, రాంచందర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, కృష్ణ రెడ్డి, దిలీప్, రాజమహేంద్ర, మల్లారెడ్డి, జాంగా రెడ్డి, శివ రెడ్డి, రాంచందర్ (ఎస్ఐ), సంతోష్, రంజిత్, వెంకటేష్, సురేష్, చావా శ్రీనివాస్, వీరయ్య, ప్రభాకర్, అనిల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ప్రశాంతి, చర్చి పాస్టర్లు, కాలనీ వాసులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ జులై 30(వాయిస్ టుడే) : సిఎంసి కొంపల్లి సర్కిల్ పరిధిలోని దూలపల్లి పారిశ్రామికవాడలో జీడిమెట్ల ఐల వద్ద నుంచి దూలపల్లి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నూతనంగా చేపట్టనున్న రోడ్డు విస్తరణతో పాటు నూతన రోడ్డు నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 2.20 కిలోమీటర్ల పొడవు, 50 ఫీట్ల వెడల్పుతో సుమారు 10.90 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న ఈ రోడ్డు విస్తరణతో 20 ఫీట్ల రోడ్డు 50 ఫీట్ల రోడ్డుగా విస్తరించడం ద్వారా భారీ వాహనాల ప్రయాణంతో పాటు దూలపల్లి, కొంపల్లి వంటి సమీప ప్రాంతాలవాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

పారిశ్రామికవాడలో రోడ్డు విస్తరణలో భాగంగా 153 కరెంట్ పోల్ షిఫ్టింగ్ పనులతో పాటు రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న 66 చెట్లను ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా వేరే ప్రాంతానికి తరలించేందుకు చేపట్టవలసిన చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా నాలాలపై ఉండే కల్వర్ట్ లను వెంటనే పూర్తి చేయాలి. దూలపల్లి - జీడిమెట్ల పారిశ్రామిల వాడలను కలుపుతూ చేపట్టే ఈ రోడ్డు నిర్మాణ పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయపరచుకుంటూ నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదేవిధంగా రోడ్డు నిర్మాణ పనులను చక చకా పూర్తి చేసేందుకు పారిశ్రామిక వాడకుండా వెళ్లే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దారి మళ్లింపు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంసి ఏఈఈ నరేష్, మాజీ ప్రజా ప్రతినిధులు చింతల దేవేందర్ యాదవ్, సురేష్ రెడ్డి, దప్పు కిరణ్, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు వెంకటేష్, మహేష్, మధు, వారాల వినోద్, బర్మా రాజు, బర్మ ప్రవీణ్, బర్మా శ్రీకాంత్, మంత్రి రఘు, గుర్రాల గోపాల్, గుబ్బల లక్ష్మీనారాయణ, కోల శ్రీకాంత్, ఇస్మాయిల్, శేషా చారి, దూలపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రెసిడెంట్ సాంబశివరావు, జీడిమెట్ల ఐలా ప్రెసిడెంట్ సాయి కిషోర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కీలక తీర్మానాలు




ఇస్నాపూర్, జూలై 30: ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, పెండింగ్ బిల్లుల చెల్లింపులు తదితర అంశాలకు సంబంధించిన పలు కీలక తీర్మానాలను కౌన్సిల్ ఆమోదానికి ప్రవేశపెట్టారు. సమావేశంలో నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం, దానికి అవసరమైన నిధుల సమీకరణకు కౌన్సిల్ ఆమోదం కోరారు. పట్టణ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సౌకర్యాలు కల్పించేందుకు సర్వే నెం.496లో ాదీవీ-ఖ 2.0 నిధులతో ఒక్కో సీటుకు రూ.2.50 లక్షల చొప్పున మొత్తం 7 సీట్లతో ఆస్పిరేషన్ టాయిలెట్ల నిర్మాణానికి ఆమోదం ప్రతిపాదించారు.

వివిధ వార్డుల్లో అభివృద్ధి పనుల కోసం రూ.41.80 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మున్సిపాలిటీ సాధారణ నిధులు అందుబాటులో లేకపోవడంతో ప్రభుత్వ నిధులు లేదా జూ= నిధుల ద్వారా పనులు చేపట్టేందుకు పరిపాలన అనుమతి కోరారు. అదేవిధంగా, రూ.2.37 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులను మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి చేపట్టేందుకు కూడా కౌన్సిల్ ముందు ప్రతిపాదనలు ఉంచారు. నగర అభివృద్ధి నిధుల కింద చేపట్టనున్న పనులకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు (ఞూ=లు) సిద్ధం చేసిన కన్సల్టెన్సీ సంస్థకు రూ.25 లక్షల బిల్లులు చెల్లించేందుకు కౌన్సిల్ ఆమోదం కోరారు. సర్వే నెం.496లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ౄఎజ) ఎదురుగా ఉన్న సుమారు 800 చదరపు గజాల ప్రభుత్వ భూమిని మహిళా శక్తి భవన్, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం కోసం మున్సిపాలిటీకి కేటాయించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేయాలని కౌన్సిల్‌లో ప్రతిపాదించారు. రుద్రారం గ్రామపంచాయతీ మున్సిపాలిటీలో విలీనానికి ముందు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.65 లక్షల పెండింగ్ బిల్లులను సంబంధిత అధికారులు పరిశీలించి ధృవీకరించిన అనంతరం, నిబంధనల మేరకు వడ్ల నరసింహాచారికి ఇస్నాపూర్ మున్సిపాలిటీ నిధుల నుంచి విడుదల చేయడానికి మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం, అలాగే పరిపాలన అనుమతి జారీ చేసే అంశాన్ని కూడా సమావేశంలో చర్చకు తీసుకొచ్చారు.

## ఆషాడ బోనాలు -2026 సందర్భంగా కూకట్‌పల్లి ఆలయాలకు ప్రభుత్వ ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ

కూకట్‌పల్లి: జులై 30(వాయిస్ టుడే): బోనాల-2026 పండుగ సందర్భంగా కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ దేవాలయాలకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ప్రభుత్వ ఆర్థిక సహాయం (గ్రాంట్ - ఇన్ - ఎయిడ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆగస్టు 1 (శనివారం) ఉదయం 10 గంటలకు భరత్‌నగర్, మూసాపేట్‌లోని శ్రీ హరిహర క్షేత్రంలో నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సంబంధిత ఆలయాలకు చెక్కులు అందజేయనున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఆలయ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు లేదా అధీకృత ప్రతినిధులు తమ గుర్తింపు పత్రాలతో నిర్ణీత సమయానికి కార్యక్రమానికి హాజరై ప్రభుత్వ ఆర్థిక సహాయం చెక్కులను స్వీకరించాలని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఒక ప్రకటనలో కోరారు.

## నేడు జిల్లా కలెక్టరేట్ల వద్ద విద్యార్థుల మహార్యాలీ

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



హైదరాబాద్, జూలై 30: విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31వ తేదీన శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్లు, ఆర్డీఓ, మండల తహసీల్దార్ కార్యాలయాల వద్ద విద్యార్థుల మహా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, బీసీ జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ గుజ్జ సత్యం తెలిపారు. గురువారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ... బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఇచ్చిన పిలుపు మేరకు మహా ర్యాలీల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా సంస్థల యాజమాన్యాలు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 14లక్షల మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం రూ.8వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని, పాత పద్దతిలోనే ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులు అడుగుతున్నది దానం కాదని, ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.

## మత్స్యరంగ అభివృద్ధికి రూ.2.208 కోట్ల నిధులు విడుదల

### బీజేపీ మత్స్య విభాగం రాష్ట్ర కో కన్వీనర్ ఎల్.వి.రమణ ముదిరాజ్



హైదరాబాద్, జూలై 30: ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్ వై) కింద దేశంలోని మత్స్యకారుల సంక్షేమం, ఆక్వాకల్చర్ వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,208.74 కోట్లు నిదులు విడుదల చేయడం పట్ల తెలంగాణ మత్స్యకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ మత్స్య విభాగం రాష్ట్ర కో కన్వీనర్ ఎల్.వి.రమణ ముదిరాజ్ హర్షం ప్రకటించారు. గురువారం హైదరాబాద్ నగరంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... గత మూడేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలవల్ల నీలి విప్లవం (బ్లూ రెవల్యూషన్) మరింత బలపడిందని అన్నారు. దేశంలో మత్స్య ఉత్పత్తి 141.64 లక్షల టన్నుల నుండి 197.75 లక్షల టన్నులకు (39.61శాతం) ఎగుమతులు రూ.46,666 కోట్ల నుండి రూ.73,890 కోట్లకు (58.35శాతం) పెరిగాయని తెలిపారు. రాష్ట్రాల పనితీరు, నిధుల వినియోగ సామర్థ్యం ఆధారంగా పారదర్శకంగా ఈ నిధులు కేటాయించబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. 'పిఎంఎంఎస్వై మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం' డిజిటల్ పోర్టల్ ద్వారా పనులను పర్యవేక్షించడం అభినందనీయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ పథకాలను రాష్ట్రంలోని ప్రతి మత్స్యకారునికి చేరువ చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నట్లు ఎలివి.రమణ ముదిరాజ్ స్పష్టం చేశారు.

# ఖరీఫ్‌లో యూరియా కొరత రాకూడదు

## తెలంగాణ రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలి: రాజ్యసభలో కేంద్రానికి ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి



న్యూఢిల్లీ, జూలై 30 (వాయిస్ టుడే): ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందుబాటులో ఉంచాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, ఈ కీలక సమయంలో ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకూడదని స్పష్టం చేశారు. గురువారం రాజ్యసభ జీరో అవర్‌లో మాట్లాడిన ఎంపీ వద్దిరాజు, గత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణలో తీవ్ర యూరియా కొరత ఏర్పడి రైతులు గంటల తరబడి క్యూల్లో నిలబడాల్సి వచ్చిందని గుర్తు చేశారు. అనేక చోట్ల రైతులు ఎరువులు దొరకక నిరాశతో వెనుదిరిగారని, క్యూల్లో వేచి ఉండగా స్పృహతప్పి పడిపోయిన ఘటనలు, తోపులాటల్లో ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది అనుభవం ఎరువుల ప్రణాళిక, సమన్వయం, పంపిణీలో ఉన్న లోపాలను బయటపెట్టిందని పేర్కొన్నారు. రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకువచ్చారు.

బీఆర్ఎస్ అధ్యక్షుడు లిలికల్వకుంట్ల చంద్రశేఖర రావులిలి తెలంగాణకు అదనపు యూరియా కేటాయించాలని కేంద్రాన్ని పలుమార్లు కోరగా, కేంద్రం అదనపు నిల్వలను విడుదల చేయడంతో పరిస్థితి కొంత మెరుగుపడిందని తెలిపారు. ఆ సమయంలో కేంద్రం స్పందించిన తీరును అభినందించారు. ప్రస్తుతం ఖరీఫ్ సాగు ఉధృతంగా కొనసాగుతున్నందున కొరత ఏర్పడిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. రైతులు పొలాల్లో పనులు వదిలి మళ్లీ ఎరువుల కోసం క్యూల్లో నిలబడే పరిస్థితి తలెత్తకూడదని అన్నారు. తెలంగాణలో యూరియా డిమాండ్‌ను నిరంతరం పర్యవేక్షించి, క్షేత్రస్థాయి అవసరాలకు అనుగుణంగా తగిన కేటాయింపులు చేయాలని కోరారు. ప్రతి జిల్లాకు యూరియా సకాలంలో చేరేలా రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి జిల్లా, మండల స్థాయిలో తగిన బఫర్ నిల్వలు ఏర్పాటు చేయాలని, బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలను అరికట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర సూచించారు. రైతులకు అనిశ్చితి, ఇబ్బందులు కాకుండా సకాలంలో మద్దతు అందాలని పేర్కొన్న ఆయన, గత ఏడాది వంటి బాధాకర పరిస్థితులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే ముందస్తు చర్యలు తీసుకుని ప్రస్తుత ఖరీఫ్ సీజన్ మొత్తం తెలంగాణ రైతులకు యూరియా నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు.



## డా. పెరుక రాజుకు "సినారె సాహితీ పురస్కారం--2026"

జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, ప్రముఖ కవి, రచయిత, బహుభాషావేత్త డా. సి. నారాయణరెడ్డి (సినారె) జయంతిని పురస్కరించుకుని కళా సేవా సమితి, తెలంగాణ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు "సినారె సాహితీ పురస్కారం--2026" ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ జాతీయ కవి, రచయిత, అనువాదకుడు, బహుభాషావేత్త, తెలంగాణ ముద్దుబిడ్డ డా. పెరుక రాజు అసాధారణ సాహిత్య ప్రతిభకు, సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన రచనల ద్వారా సాహిత్య రంగానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా సినారె సాహితీ పురస్కారం--2026ఎంపిక చేశారు. సినారె జయంతి సందర్భంగా తెలంగాణ సారస్వత కళా పరిషత్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని డా. పెరుక రాజు ప్రదానం చేశారు. రైతు కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగిన డా. పెరుక రాజు ప్రస్తుతం భారత సైన్యంలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్‌గా సేవలందిస్తున్నారు.

## 30వ వార్డ్ పహడినగర్‌లో మంచినీటి సమస్య లేకుండా చేయడమే నాలక్ష్యం

### – 30 వ వార్డు మునిసిపల్ కౌన్సిలర్ ఎండి.లయిక్ అహ్మద్

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. ఇండియన్ క్రానికల్.. జూలై 29):– 30వ వార్డ్ పహడినగర్ లో మంచినీటి సమస్య లేకుండా చేయడమే నాలక్ష్యమని,భువనగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో తమ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ,30వ వార్డు పహడినగర్ లో మునిసిపల్ కౌన్సిలర్ ఎండి.లయిక్ అహ్మద్ అన్నారు. 30వ వార్డు పహాడీనగర్ లో ఆర్డీఓ ఆఫీస్ ఎదురుగా రూరల్ పోలీస్ స్టేషన్ గల్లీలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ జనరల్ ఫండ్ నిధుల నుండి గత నెల రోజుల క్రితం బోరు వేయడం జరిగింది. ప్రజల సౌకర్యార్థం అందులో మోటార్ దింపి పైప్ లైన్ ద్వారా ప్రజలకు మంచినీరు అందించే కార్యక్రమాన్ని వాడు కౌన్సిలర్ ఎండీ.లైక్ అహ్మద్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ లైక్ అహ్మద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వార్డులో మంచినీటి సమస్య లేకుండా చూస్తానని వారి సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని బోర్లు వేయించడం జరుగుతుందని తెలిపారు మంచినీటి ఎద్దడి ఎక్కువగా ఉండటంతో వారి దృష్టికి తీసుకుపోయిన వెంటనే వారు బోరు వేయాలని సంబంధిత శాఖ వారిని ఆదేశించడం జరిగిందని వారు తెలిపారు వార్డులో నా మొదటి ప్రాధాన్యత మంచినీటికే ఉంటుందని కౌన్సిలర్ అన్నారు కావున రాబోయే రోజుల్లో వార్డు ప్రజలు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ అహ్మద్, ఎండీ.మన్సూర్,జహంగీర్ ,అసద్,అజ్జు తదితరులుపాల్గొన్నారు.

## బోయినిపల్లి తండాలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

### – అదిరిపోయిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య డాన్స్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి ):– యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం బోయినిపల్లి తండాలో బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సర్పంచ్ భూక్య రజిత రమేష్ నాయక్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తండా మహిళలు, యువతులు సంప్రదాయ బంజారా వస్త్రధారణలో తీజ్ పండుగ ప్రత్యేక నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు తండా ప్రజలతో కలిసి సంప్రదాయ నృత్యంలో పాల్గొని సందడి చేశారు. ఆయన తండా వాసులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేయడం అక్కడి ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. స్థానికులు ఆనందోత్సాహాలతో ఆయనకు ఘన స్వాగతం పలికి, ప్రేమాభిమానాలను చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, తీజ్ పండుగ బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, కుటుంబ సౌభాగ్యం, సుఖశాంతి, మంచి వర్షాలు, సమృద్ధి పంటల కోసం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవడం విశిష్ట సంప్రదాయమని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించే దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. తండాల అభివృద్ధితో పాటు విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, ఉపాధి వంటి అన్ని రంగాల్లో గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. తీజ్ పండుగ సందర్భంగా నాయకుని తండా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, తండా పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఘనంగా గోల్కొండ మహంకాళి జగదాంబ ఆలయంలో చండీ హోమం

### ఆలయ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు

హైదరాబాద్, జూలై 30 (వాయిస్ టుడే): చారిత్రాత్మక గోల్కొండ కోటలోని శ్రీ మహంకాళి జగదాంబ ఆలయంలో గురువారం చండీ హోమం వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హోమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సుభిక్షం కోసం అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా దివంగత ఆకుల పెంటయ్య కుమారులు ఆకుల చంద్రశేఖర్, ఆకుల భాస్కర్, ఆకుల శ్రీనివాస్ చండీ హోమంలో పాల్గొన్నారు. దివంగత ఆకుల పెంటయ్య హైదరాబాద్ నగర కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా, లంగర్ హౌజ్--గోల్కొండ ప్రాంతంలో ప్రజాసేవకుడిగా విశేష సేవలు అందించారు. చండీ హోమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.



## నల్లగొండ జిల్లా మత్స్య శాఖ నూతన అధికారిని కలిసిన ఎల్ వి రమణ ముదిరాజ్

నల్లగొండ, జూలై 30: నల్లగొండ జిల్లా మత్స్య శాఖ నూతన అధికారిగా బాధ్యతలు చేపట్టిన సుకీర్తి గారిని తెలంగాణ రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ సంఘం (టిఆర్ఎంఎస్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, బిజెపి నాయకులు ఎల్వి రమణ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. జిల్లాలోని మత్స్యకారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఈ సందర్భంగా అధికారి గారికి వివరించి, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కోరడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమం కోసం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి మత్స్యకారుడికి అందించేలా చర్యలు తీసుకోవాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎల్ వి రమణ ముదిరాజ్‌తో పాటు పలువురు మత్స్యకార సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.




## "మిషన్-80" ప్రపంచ రికార్డు పోస్టర్ ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్, జూలై 30: భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "మిషన్–80" ప్రపంచ రికార్డు ప్రయత్నం పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన కార్యాలయంలో గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. కరాటే రంగంలో విశేష సేవలందిస్తున్న వి. సుధాకర్ చేపట్టనున్న ఈ వినూత్న ప్రపంచ రికార్డు ప్రయత్నం తెలంగాణ రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా గర్వకారణమని పేర్కొన్నారు. సుధాకర్ విజయవంతంగా ప్రపంచ రికార్డు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. 09 ఆగస్టు 2026న ఉదయం 9 గంటలకు హైదరాబాద్, నారాయణగూడ లోని డా. జి.ఎస్. మెల్కోటే పార్క్ లో జరగనున్న ఈ కార్యక్రమంలో వి. సుధాకర్ కేవలం 8 నిమిషాల్లో 9 రకాల కరాటే బాడీ టెక్నిక్స్ ఉపయోగించి 80 షాబాద్ టైల్స్‌ను బద్దలు కొట్టి ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు సిద్ధమవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రపంచ రికార్డు ప్రయత్నం భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు నివాళిగా, యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్న గౌడ్, జీవీఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి, ప్రపంచ రికార్డు ప్రయత్నకర్త వి. సుధాకర్, అమృత రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, క్రీడాభిమానులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ చారిత్రాత్మక ప్రపంచ రికార్డు ప్రయత్నాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



## నాంపల్లిలో SIR ప్రక్రియపై ఇంటింటి ప్రచారం

### ఎన్యూమరేషన్ ఫారాలు నింపి సమర్పించాలి: మిద్దెల జితేందర్ పిలుపు

హైదరాబాద్, జూలై 30 (వాయిస్ టుడే):లిలి నాంపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ాు×=) ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు, నాంపల్లి నియోజకవర్గ ాు×= కోఆర్డినేటర్ లిలిమిద్దెల జితేందర్‌లిలి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు డివిజన్లలో కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్ కార్యకర్తలతో కలిసి పర్యటించిన మిద్దెల జితేందర్, ప్రతి ఇంటికి వెళ్లి ాు×= ప్రక్రియపై ప్రజలకు వివరించారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ప్రక్రియలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలను కలిసి లిలి"ఎన్యూమరేషన్ ఫారం అందిందా? ఫారం పూర్తిగా నింపారా? సంబంధిత అధికారులకు సమర్పించారా?"లిలి అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఫారాలు నింపని వారు వెంటనే పూర్తి చేసి సమర్పించాలని కోరారు.

మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి ఒక్కరూ ాు×= ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉంటాయని తెలిపారు. ఫారం నింపే విధానం, అవసరమైన పత్రాలు, సమర్పణ ప్రక్రియపై కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు సహకరిస్తున్నారని చెప్పారు. ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, ప్రతి ఓటరు ాు×= ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా తమ ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా పూర్తి చేసి ఎన్నికల అధికారులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి లిలిఫిరోజ్ ఖాన్‌లిలి, సురేందర్, డివిజన్ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులకు,వృద్ధుల రేషన్ కార్డు దారులకు ఈకేవైసీ నిబంధనలు సడలించి..

## గడువు పొడిగించాలని తహశీల్దార్‌కు వినతి

**:- మాజీ మున్సిపల్ చైర్మన్.. బర్రె జహంగీర్**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- చిన్నారులకు, వృద్ధుల రేషన్ కార్డు దారులకు ఈకేవైసీ నిబంధనలు సడలించాలి రేషన్ కార్డు దారులకు ఈకేవైసీ గడువు పొడిగించాలని భువనగిరి తహశీల్దార్ సేకూరి జగన్ కీ మాజీ మున్సిపల్ చైర్మన్.. బర్రె జహంగీర్ వివరించారు. కొత్తగా రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు, పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు చేర్చుకున్న వారికి ఈకేవైసీ గడువును మరో రెండు నెలలు పొడిగించాలని, అలాగే 5 సంవత్సరాల లోపు చిన్నారులు, 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులను ఈ కేవైసీ ప్రక్రియ నుంచి మినహాయించాలని కోరుతూ భువనగిరి తహశీల్దార్ సేకూరి జగన్ మోహన్ ప్రసాద్ కీ బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ గురువారం వినతిపత్రం ఇచ్చి వివరిస్తూ. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కొత్త రేషన్ కార్డుదారులు, పాత కార్డుల్లో కొత్తగా సభ్యులుగా చేరిన వారు ఈ నెల 31లోపు తప్పనిసరిగా ఈ కేవైసీ పూర్తి చేయాల్సి ఉంది. అయితే, ఈ ప్రక్రియపై చాలా మందికి సరైన అవగాహన లేకపోవడం, మీ సేవా కేంద్రాల వద్ద భారీ రద్దీ నెలకొనడం, బయోమెట్రిక్ సమస్యల కారణంగా అనేక మంది లబ్ధిదారులు గడువులోగా ఈ కేవైసీ పూర్తి చేయలేకపోతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

అదేవిధంగా 5 సంవత్సరాల లోపు చిన్నారులు, 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులు బయోమెట్రిక్ నమోదు చేయించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలువురి వేలిముద్రలు సరిగా నమోదు కాకపోవడంతో ఈ కేవైసీ ప్రక్రియ పూర్తికావడం లేదని వివరించారు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న 31 జూలై 2026 గడువును 30 సెప్టెంబర్ 2026 వరకు పొడిగించాలని, అలాగే చిన్నారులు, వృద్ధులకు ఈ కేవైసీ నుంచి పూర్తిస్థాయి మినహాయింపు ఇచ్చి వారి పేర్లను రేషన్ కార్డుల్లో యథావిధిగా కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇకపోతే ఈ మూడు మాసాల రేషన్ బియ్యం రేషన్ కార్డు ఉన్న ప్రజలు నష్టపోయే అవకాశం ఉన్నదని తహశీల్దార్‌లను కోరారు. పేద ప్రజలు రేషన్ సౌకర్యానికి దూరం కాకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఆయన వెంట కుక్కదూవు సోమయ్య మాజీ కౌన్సిలర్,సరగడ అమర్,అంగడి నాగరాజు,బర్రె నరేష్, బట్టు ప్రేమ్ కుమార్, ఎస్.ఉపేందర్,పోకల యాదగిరి,ఎండి జహంగీర్,బొందుల నరేష్,నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో గాయత్రిపురం, సిద్ధాపూర్ ప్రాంతాల్లో పర్యటన

**ప్రజలను, అధికారులను అప్రమత్తం చేసిన సయ్యద్ హైదర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 30: కురిసిన భారీ వర్షాల కారణంగా నిర్మల్ పట్టణ పరిధిలోని గాయత్రిపురం మరియు సిద్ధాపూర్ ప్రాంతాలలో పర్యటించి, వరద పరిస్థితిని పరిశీలించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలంలో గాయత్రిపురం, సిద్ధాపూర్ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు పడిన ప్రతిసారీ ముంపు సమస్య ఎదురవుతున్నందున, అధికారులు తక్షణమే స్పందించి ఈ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని జాయింట్ సెక్రటరీ, తెలంగాణ సయ్యద్ హైదర్ డిమాండ్ చేశారు.గతంలో వైఎస్సార్ కాలనీ, మహాలక్ష్మి వాడ, సోఫీ నగర్ తో పాటు దాదాపు 20 కాలనీలలోని ఇళ్లల్లోకి విపరీతంగా వర్షపు నీరు చేరి ప్రజలు నానా అవస్థలు పడ్డారని గుర్తుచేశారు. ఆ చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

తాసిల్దార్ ప్రభాకర్ పరిశీలన కాలనీవాసుల కీలక సూచనలు:

గాయత్రిపురంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై నిర్మల్ తాసిల్దార్ ప్రభాకర్ స్వయంగా క్షేత్రస్థాయిలో విజిట్ చేసి, స్థానిక పరిస్థితిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసుల తరఫున అధికారులకు సయ్యద్ హైదర్ ఒక ముఖ్యమైన సూచన చేశారు. వర్షపు నీరు వేగంగా, సఫీలుగా బయటకు వెళ్లేందుకు ఆ ప్రాంతంలో 20 నుండి 30 ఫీట్ల విస్తీర్ణంతో కూడిన బ్రిడ్జిలు (కల్వర్టులు) నిర్మిస్తే ఈ నీటి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలియజేశారు. కాబట్టి, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, బ్రిడ్జిల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టి, వర్షాకాలంలో కాలనీవాసులకు ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కోరడమైనది

# ఆగస్టు 16, 17, 18 తేదీల్లో భువనగిరిలో జరిగే సీఐటీయూ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

**- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్. రమ**



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- ఆగస్టు 16, 17, 18 తేదీల్లో భువనగిరిలో జరిగే సీఐటీయూ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్. రమ కార్మికులకు పిలుపునిచ్చారు.గురువారం రోజున సిఐటియు జిల్లా కమిటి సమావేశం జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రమ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు అఖిల భారత, రాష్ట్ర నాయకత్వంతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు.?కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమావేశాల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని వివరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను నయా బానిసలుగా మారుస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా లేబర్ కోడ్లను బలపరుస్తూ, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. జీవో ఎం.ఎస్.నెం. 6 ద్వారా కనీస వేతనాల అమల్లో జరుగుతున్న లోపాలను సరిదిద్ది, శాస్త్రీయంగా వేతనాలను సవరించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ ఉద్యోగులకు ,ఆశా వర్కర్లకు కనీస వేతనం 18,000 ఇవ్వాలని , పిఎంశ్రీ విద్యను అంగన్‌వాడీ సెంటర్లకే అప్పగించాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి బకాయి పడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలని, ఆర్ పి లకు , స్కీమ్ వర్కర్స్ పనిభారం తగ్గించాలని కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికులకు సీఎస్ఆర్ హెల్త్ టెస్ట్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ విలీన ప్రక్రియను సత్వరమే ప్రారంభించాలని మరియు విద్యుత్ శాఖలో ఆర్డిఎస్ఎస్ స్కీమ్‌ను విరమించుకోవాలని స్పష్టం చేశారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్ట్ 10 వ తేదీన జరిగే జైల్ బరో కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోరాటాల గడ్డ అయిన భువనగిరిలో జరుగుతున్న ఈ రాష్ట్ర కమిటీ సమావేశాలలో కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని ఈ సమావేశాల విజయవంతం కోసం కార్మికులు, ప్రజలు తమ వంతు ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలను అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు,కోశాధికారి యండి పాషా,జిల్లా ఆఫీస్ బేరర్స్ మాయ కృష్ణ, తుర్కపల్లి సురేందర్, సిలివేరు రామకుమారి,పైళ్ళ గణపతి రెడ్డి, పొట్ట యాదమ్మ, నకిరేకంటి రాము, జిల్లా కమిటి సభ్యులు గంధమల్ల మాతయ్య, పోతరాజు జహంగీర్, చిమకండ్ల శ్రీరాములు,తూటి వెంకటేష్, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో కడెం ప్రాజెక్టును సందర్శించి వరద పరిస్థితులను సమీక్షించిన జిల్లా ఎస్పీ డా జి. జానకి షర్మిల, ఐపీఎస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 30: నిర్మల్ జిల్లాలో మొన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ గురువారం కడెం ప్రాజెక్టును సందర్శించి వరద పరిస్థితులను పరిశీలించారు. ప్రాజెక్టు నీటి మట్టం, ప్రవాహ పరిస్థితులు, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, ప్రజల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాబోయే రెండు రోజుల పాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు.

అలాగే కడెం ప్రాజెక్టు, ఇతర వాగులు, వంకలు, చెరువులు, నీటి ప్రవాహ ప్రాంతాల వద్దకు ఎవరూ వెళ్లరాదని, సెల్ఫీలు లేదా వీడియోలు తీసేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. గొర్రెలు, పశువుల కాపరులు, మత్స్యకారులు నీటి ప్రవాహ ప్రాంతాలకు వెళ్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలను దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో పాత ఇళ్లు, గుడిసెలు, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆపత్కాల పరిస్థితులు ఏర్పడినా వెంటనే స్పందించి ప్రాణనష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, ఐఏఎస్, డీఆర్‌డీఓ పీడీ విజయలక్ష్మి, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, కడెం మండల తహసీల్దార్, ఎంపీడీవో, విద్యుత్ శాఖ ఏఈ, కడెం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఖానాపూర్ సీఐ సత్యనారాయణ, సంబంధిత శాఖల అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 30: ముధోల్ మండలంలోని గన్నోర గ్రామంలో మరియు బాసర మండలంలోని కౌట గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే శ్రీ పవార్ రామారావు పటేల్ పరామర్శించారు.ఈ సందర్భంగా మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్--నిర్మల్--ఆర్మూర్ రైల్వే మార్గానికి కేంద్రాన్ని కోరిన బీజేపీ నేతలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 30: ఆదిలాబాద్--నిర్మల్--ఆర్మూర్ రైల్వే మార్గాన్ని త్వరితగతిన మంజూరు చేసి, నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతూ తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఈరోజు ఢిల్లీలో గౌరవ కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ ని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ రైల్వే మార్గం ఉత్తర తెలంగాణ అభివృద్ధికి కీలకమని, ప్రజల రవాణా సౌకర్యాలతో పాటు వ్యాపార, ఉపాధి అవకాశాలు కూడా విస్తరిస్తాయని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎంపీలు రఘునందన్ రావు ఈటల రాజేందర్ ధర్మపురి అరవింద్ ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి పాయల శంకర్ రాకేష్ రెడ్డి సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నాల్కల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి**



ఝరాసంగం జూలై 30 (వాయిస్ టుడే) : వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని న్యాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ కొత్తపల్లి భాస్కర్ రెడ్డి సూచించారు. వర్షాల కారణంగా రోడ్లు జారుడుగా మారే అవకాశం ఉన్నందున అత్యవసర పరిస్థితులు మినహా బయటకు వెళ్లకుండా ఉండాలని, ఒకవేళ వెళ్లాల్సి వస్తే వాహనాలను నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలని ఆయన కోరారు. వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ స్తంభాలు, ఇనుప కంచెలు, ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపోయిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకవద్దని హెచ్చరించారు. అలాంటి నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉందన్నారు. ఇంట్లో విద్యుత్ పరికరాలను తడి చేతులతో ముట్టుకోవద్దని, విద్యుత్ సంబంధిత లోపాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే చిన్నపిల్లలను అప్రమత్తంగా చూసుకోవాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని భాస్కర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రాయికోడ్‌లో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య**

ఝరాసంగం జులై 30 (వాయిస్ టుడే): సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి సంగారెడ్డి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్ధన్న పటేల్, మండల పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదార్‌నాథ్ పాటిల్, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, అల్లాపూర్ సర్పంచ్ చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# గన్నవరం ను ప్రగతి పథంలో ముందుకు నడుపుతాం: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం గౌడపేట 128, 129 బూత్‌ల పరిధిలో గురువారం నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి సంక్షేమం' కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నియోజకవర్గంలో చేపట్టిన పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అంతకుముందు రూ.27 లక్షల వ్యయంతో నిర్మించిన గౌడపేట అంతర్గత సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గన్నవరం అభివృద్ధిని పక్కనపెట్టి కొంత మంది కేవలం ప్రతికూల అంశాలనే ప్రచారం చేయడం సరికాదన్నారు. గన్నవరం అంటే కేవలం వివాదాలు కాదని, అంతర్జాతీయ విమానాశ్రయం, హెచ్‌సీఎల్ సంస్థ, వేలాది ఉద్యోగ అవకాశాలు, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలు కూడా గుర్తుకు రావాలని అన్నారు. గన్నవరం సెంటర్‌లో మహాత్మాగాంధీ, ఎన్టీఆర్ విగ్రహాలతో కూడిన సుందరీకరణ పనులు చేపట్టామని, రహదారి విస్తరణతో పట్టణ రూపురేఖలు మారాయని తెలిపారు. త్వరలో మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈ పనులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. గన్నవరం చారిత్రక, రాజకీయ ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గమని, పుచ్చలపల్లి సుందరయ్య, కాకాని వెంకటరత్నం లాంటి ప్రముఖులు ప్రాతినిధ్యం వహించిన ప్రాంతమని గుర్తుచేశారు. అలాంటి నియోజకవర్గాన్ని వెనుకబడిన ప్రాంతంగా చూపించే ప్రయత్నాలు సరికావన్నారు. గత పదేళ్లలో జరగని అభివృద్ధిని రెండేళ్లలోనే చేసి చూపించనాని పేర్కొన్నారు. గన్నవరం పట్టణంలోనే సుమారు రూ.89 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. రహదారి విస్తరణ, విద్యుత్ వ్యవస్థ ఆధునికీకరణ, పారిశుధ్య నిర్వహణ, మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలు చేశామని చెప్పారు. గౌడపేట, సాలిపేట, చెంచుల కాలనీ, కేసరపల్లి, వీఎన్‌పురం కాలనీల్లో విద్యుత్ స్తంభాల పునర్వ్యవస్థీకరణతో పాటు విద్యుత్ వ్యవస్థను మెరుగుపర్చేందుకు రూ.31.40 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. గతంలో గన్నవరం పరిసర ప్రాంతాల్లో చెత్త సమస్య తీవ్రంగా ఉండేదని, ప్రజల సహకారంతో శాశ్వత పరిష్కారం చూపించామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో డంపింగ్ యార్డ్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. గన్నవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి సీఎస్‌ఆర్ నిధుల ద్వారా రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. గతంలో కనీస సదుపాయాలు కూడా లేని పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ఆసుపత్రిలో సౌకర్యాల పెంపుపై చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. హెచ్‌సీఎల్ సహకారంతో ఆసుపత్రులు, పాఠశాలలు, బాలికల మరుగుదొడ్లు, ఆర్వో



ప్లాంట్లు వంటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. హెచ్‌సీఎల్ నిధులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా నియోజకవర్గంలోనే వినియోగించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఇంటింటికీ వెళ్లి రక్తపరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యమన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని తొమ్మిది గ్రామాలు ఇప్పటికీ అధిక టిడిఎస్ ఉన్న నీటిని తాగాల్సిన పరిస్థితి ఉందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ రూరల్ మండలంలోని తొమ్మిది గ్రామాల్లోని ప్రజలు తాగునీరు, చెత్త, డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడమేనని స్పష్టం చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి లేఖ రాశానని, త్వరలో కలిసి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. విజయవాడ మున్సిపల్ ఎన్నికలకు ముందే ఈ తొమ్మిది గ్రామాలను వీఎంసీలో విలీనం చేయాలని కోరతానన్నారు. సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. పోలవరం--ఏలూరు కాలువ అనుసంధాన పనులు కూడా త్వరలో పూర్తి కానున్నాయని చెప్పారు. ఈ పనులు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంటుందని వివరించారు. గత 30 రోజుల్లోనే గన్నవరం నియోజకవర్గానికి దాదాపు రూ.100 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారం, సాగునీటి సౌకర్యాల కల్పన, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఆకుల జయసత్య, గన్నవరం ఏ.యం.సి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసీమోహన్, టీడీపీ సీనియర్ నాయకులు దొంతు చిన్నా, చిరుమామిళ్ల సూర్యం, ఆరుమళ్ళ కృష్ణా రెడ్డి, దేవినేని సులోచన, ఆళ్ల దమయంతి, జాస్తి తాతారావు, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, క్లస్టర్ ఇంచార్జి తంగిరాల శ్రీనివాసరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మోదుగుమూడి సత్యనారాయణ, గన్నవరం గ్రామ టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, చల్లగుల్ల సందీప్, తిరువీధి నరేష్, మండల మహిళా అధ్యక్షురాలు బుస్సే సరిత, జాస్తి రేణుక, మద్దినేని వెంకటేశ్వరరావు, సూరిబోయిన రాంబాబు, మోదుగుమూడి వేణు, అన్నే హరికృష్ణ, బండి భాస్కర్, యనమదల సతీష్, జాస్తి మురళి, బుస్సే నాగప్రసాద్, దేవరపల్లి కోటేశ్వరరావు, కంచర్ల సూర్య, నల్లూరి వెంకటరత్నం, గండికోట సీతయ్య, చల్లగాలి సునీల్, సొంగా సంతోష్, షేక్ కరీముల్లా, వేమూరి రవి, పల్లగాని రాంబాబు, ముద్రబోయిన శ్రీనివాసరావు, ఆళ్ల శ్రీనివాసరావు, అట్లూరి రామ్ కిరణ్, చిలకపాటి శ్రీనివాసరావు, మల్లారెడ్డి కిషోర్, కాగితాల నాగరాజు, మణిమాల అప్పారావు, సవలం దినేష్, కోసూరి వెంకటేష్ మరియు ఎన్డీయే కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లిఫ్టుల రక్షణ రైతు బాధ్యత..



## దొంగతనాలకు చెక్ పెడదాం

### సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

### హాజరైన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

హుజూర్ నగర్ :జులై, 30 (వాయిస్ టుడే ప్రతినిధి): వ్యవసాయానికి ప్రాణాధారమైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్వహణ, భద్రతతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్ల దొంగతనాల నివారణే ధ్యేయంగా సూర్యాపేట జిల్లా పోలీసు యంత్రాంగం ముందడుగు వేసింది. హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలోని రైతులు, ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయ అధికారులతో కలిసి హుజూర్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

### రైతు కమిటీలు వేసి పర్యవేక్షించాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్లలో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు, వైర్లు, ఆయిల్ దొంగతనానికి గురైతే చివరకు తీవ్రంగా నష్టపోయేది రైతాంగమేనని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవేదన వ్యక్తం చేశారు. దొంగతనాలు జరిగాక పోలీసులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి నిందితులను పట్టుకొని సొత్తు రికవరీ చేస్తున్నారని, అయితే దొంగతనాలు జరగకుండా ముందస్తుగా అడ్డుకోవడమే ముఖ్యమని స్పష్టం చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి లిఫ్ట్ పరిధిలో రైతులు సహకార సొసైటీలు, కమిటీలుగా ఏర్పడి నిరంతరం పర్యవేక్షించుకోవాలని సూచించారు. రైతుల కమిటీల ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం, ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. లిఫ్టుల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశమున్నందున, రైతులు నీటిని ఆదా చేస్తూ తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

### రైతులకు పోలీసుల అండ.. పెట్రోలింగ్ ముమ్మరం: ఎస్పీ నరసింహ

దేశానికి వెన్నుముక అయిన రైతన్నలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు. నివాస ప్రాంతాలకు దూరంగా ఉన్న లిఫ్ట్ పథకాలనే లక్ష్యంగా చేసుకుని దొంగలు వైర్లు, ఆయిల్, ట్రాన్స్‌ఫార్మర్లు ఎత్తుకెళ్తున్నారని తెలిపారు. రైతుల మధ్య ఐకమత్యం, సామాజిక బాధ్యత పెరిగినప్పుడే దొంగతనాలకు చెక్ పెట్టవచ్చన్నారు. పోలీసు శాఖ తరఫున లిఫ్టుల వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసి, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. దొంగతనాల నిర్మూలనలో రైతులు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

### లిఫ్టులను సొంత ఆస్తిగా భావించాలి: ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం ఏర్పాటు చేస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్లను రైతులు తమ సొంత ఆస్తిగా భావించి రక్షించుకోవాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కోరారు. లిఫ్టులలో దొంగతనాలు జరిగితే సాగునీరు అందక రైతులే నష్టపోతారని అన్నారు. వ్యవసాయ రంగానికి నిరంతర నీరందించేందుకు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అనుక్షణం కృషి చేస్తున్నారని తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసం, దొంగతనాల నివారణే ధ్యేయంగా ఇన్ని శాఖలను ఒకే వేదికపైకి తెచ్చి భారీ అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని, ఎస్పీ నరసింహను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సూర్యనారాయణ, ఇరిగేషన్ సిఇ నాగభూషణం, విద్యుత్ డిఇ రామ్మోహన్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులు, హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, రెండు నియోజకవర్గాల పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

### హద్నూర్ ఎస్సై దోమ సుజిత్



ఝరాసంగం జూలై 30 (వాయిస్ టుడే) : న్యాల్కల్ మండల పరిధిలోని హద్నూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై దోమ సుజిత్ వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల సమయంలో తెగిపోయిన విద్యుత్ తీగలు, నీటిలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. అదేవిధంగా తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకరాదని, ఇంటి వైరింగ్, ఎర్తింగ్‌ను తరచూ తనిఖీ చేయించుకోవాలని సూచించారు. విద్యుత్ లోపాలు లేదా ప్రమాదకర పరిస్థితులు గమనించిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు..వర్షాకాలంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై దోమ సుజిత్ విజ్ఞప్తి చేశారు.

## నగర ప్రజలకు మరింత చేరువగా ఆర్టిసి

### నగరంలో సిటీ బస్సులు ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





కరీంనగర్,జూలై 30(వాయిస్ టుడే): నగర ప్రజలకు మరింత మెరుగైన ప్రజా రవాణా సేవలు అందించడానికి సిటీ మెట్రో ఎక్స్ ప్రెస్ సర్వీసులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.మొదటి దశలో మూడు రూట్ లలో కరీంనగర్ వాగేశ్వరి కాలేజీ,కరీంనగర్ - చింతకుంట, కరీంనగర్ -కొత్తపల్లి హవేలీ సిటీ మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులను నడుపనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పెరుగుతున్న నగర అవసరాలకు అనుగుణంగా ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా విద్యార్థులు, ఉద్యోగులు,వృద్ధులు,మహిళలకు ఈ బస్సులు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ప్రతిరోజు ఉపాధి కొరకు కరీంనగర్ నుండి వచ్చే చింతకుంట,బావుపేట ఓద్యారం,కొత్తపల్లి,విద్యా సంస్థలకు నిలయమైన వాగేశ్వరి వైపు ఈ సిటీ బస్సు సర్వీసులు నడిపించడం జరుగుతుంది.మెడికల్ కాలేజీలు ఉండే నగునూరు ప్రతిమ మెడికల్ కాలేజీ,బొమ్మకల్ చల్మడ ఆనందరావు మెడికల్ కాలేజీ, మానకొండూరు వైపు కూడా బస్సులు నడుపుతాం. ప్రయాణికులు ఆదరిస్తే 24 గంటలు బస్సులు నడిసెల చర్యలు తీసుకుంటాం అన్నారు. అవసరమైతే ఒకే రూట్ లో అదనపు బస్సులు నడిపించడానికి చర్యలు తీసుకుంటున్నాం.మహా లక్ష్మీ ద్వారా మహిళలు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగించుకుంటున్నారు.కొత్త బస్సుల కొనుగోలు,కొత్త నియామకాలు చేపట్టాం,పెండింగ్ బకాయిలు తీర్చడం జరిగింది.ప్రతి గ్రామానికి బస్ చేరాలని,ఆర్టీసీ ప్రతి రోజు 35 లక్షల కిలోమీటర్లు 65 లక్షల మంది ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని అన్నారు.అనంతరం కరీంనగర్ బస్ స్టేషన్ నుండి వాగేశ్వరి కాలేజీ వరకు సిటీ బస్సులో మంత్రి, ఎమ్మెల్యేలు,మేయర్ ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం,కవ్వంపల్లి సత్యనారాయణ, మేయర్ కొలగాని శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,సీపీ గౌస్ ఆలం, నేతలు,అధికారులు పాల్గొన్నారు.



## వేములవాడ గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభం

### రూ.12 కోట్ల తో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

వేములవాడ, జూలై 30(వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువు లో రూ.12 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొన్నారు.ప్రారంభోత్సవం అనంతరం గుడి చెరువు బండ్ పార్క్ లో ఏర్పాటు చేసిన నటరాజ స్వామి విగ్రహం, సప్త మాతృకల విగ్రహాలు, సుందరం గా తీర్చిదిద్దిన గార్డెన్, మొక్కలు, భారీ శివుడి విగ్రహాన్ని మంత్రులు ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శుక్రవారం 31 జూలై 2026



## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా ఎన్సిసి రిపబ్లిక్ డే పరేడ్ డే క్యాంప్

**పాల్గొన్న ఎన్సిసి అధికారులు**

కరీంనగర్,జూలై 30(వాయిస్ టుడే): రిపబ్లిక్ డే పరేడ్ లో ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొనడం చాలా అదృష్టంగా భావించాలని లెఫ్టినెంట్ కల్నల్ కృష్ణమూర్తి అన్నారు. ఎన్సిసి క్యాడెట్లకు రిపబ్లిక్ డే క్యాంపులో పాల్గొనేందుకు నిర్వహించిన పరీక్ష క్యాంపుకు హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్సిసిలో చేరిన ప్రతి విద్యార్థి కేవలం సర్టిఫికెట్ కోసమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వం,దేశభక్తి,సేవస్ఫూర్తి,అని అమూల్యమైన జీవిత విలువలను కూడా నేర్చుకుంటారని,అమలుపరస్తారని చెప్పారు.రాజపథ్/కర్తవ్య పథ్ పై అడుగులు వేయడం ప్రతి ఎన్సిసి క్యాడెట్ కు జీవితంలో అత్యున్నత గౌరవమని గుర్తు చేస్తూ పాల్గొనే అవకాశం ఎన్సిసి క్యాడెట్ కు లభించే అత్యున్నత జాతీయ గౌరవాలలో ఒకటని తెలుపుతూ దేశవ్యాప్తంగా ఉన్న లక్షణాది ఎన్సిసి క్యాడెట్లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కొద్దిమందికే ఈ అరుదైన అవకాశం లభిస్తుందని తెలుపుతూ క్రమశిక్షణ,పరేడ్ నైపుణ్యం,శారీరక దారుఢ్యం,నాయకత్వ లక్షణాలు,వ్యక్తిత్వం వంటి అంశాల్లో ప్రతిభను నిరూపించిన వారినే ఎంపిక చేస్తారని గుర్తు చేశారు.రాష్ట్ర స్థాయి,గ్రూప్ స్థాయి,డైరెక్టరేట్ స్థాయి కఠినమైన ఎంపిక శిబిరాలను విజయవంతంగా పూర్తి చేసిన క్యాడేట్లే ఢిల్లీకి ఎంపిక అవుతారని గుర్తు చేశారు. విద్యార్థులు అందరూఎన్సిసి అధికారులు తెలిపిన విధివిధానాలను చక్కగా పాటించి అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ కృష్ణమూర్తి, సంగారెడ్డి,హావిల్దార్ దేవేంద్ర సింగ్, అదిలాబాద్,సుబేదార్ జంగ్ బాజ్ ఖాన్, సునీల్ కుమార్,సుబేదార్ నిజామాబాద్, పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



## 17వ పోలీస్ బెటాలియన్‌లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శిక్షణ ప్రారంభం

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 30 (వాయిస్ టుడే): ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగం గా సహాయక చర్యలు అందించేం దుకు పోలీసు సిబ్బంది నైపుణ్యా లను పెంపొందించే లక్ష్యం తో రాజన్న సిరిసిల్ల జిల్లా 17 వ తెలంగాణ స్పెషల్ పోలీస్ (౦+ఙా) బెటాలియన్ లో మూడు రోజుల డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ పరిధి లోని వివిధ పోలీస్ స్టేషన్లు, సీఏఆర్ (జూ=) నుంచి ఎంపికైన 31 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఈ శిక్షణ లో పాల్గొంటున్నారు. జూలై 30 నుంచి ఆగస్టు 1, 2026 వరకు శిక్షణ కొనసాగనుంది.ఈ సందర్భంగా 17 వ బెటాలియన్ కు చెందిన ఇద్దరు అసిస్టెంట్ కమాండెంట్లు, ఎస్‌డీఆర్‌ఎఫ్ (౯ణ=ఖీ) రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ బండి శ్రీనివాస్ శిక్షణ ప్రాముఖ్యత ను వివరించారు. విపత్తుల సమయం లో సమన్వయంతో, వేగం గా స్పందించడం ద్వారా ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.శిక్షణ లో వరద సహాయక చర్యలు, రెస్క్యూ ఆపరేషన్లు, ప్రథమ చికిత్స, తాడుల సహాయంతో రక్షణ పద్ధతులు, నీటిలో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడం, అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, ఆధునిక డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విధానాల పై సిద్ధాంతపరమైన, ప్రాయోగిక శిక్షణ అందిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీసు సిబ్బంది విపత్తుల సమయంలో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించే సామర్థ్యాన్ని పెంపొందించు కుంటారని అధికారులు ఆశా భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో 17వ బెటాలియన్ అధికారులు, ఎస్‌డీఆర్‌ఎఫ్ శిక్షణ బృందం పాల్గొన్నారు.

# అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ టెండర్‌లో భారీ గోల్‌మాల్

**కమిషన్ల కోసమే కాంట్రాక్టర్లకు అనుకూలంగా టెండర్**

**జిఓ745 ఎవరి ప్రయోజనం కోసం టెండర్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలి**

**సర్దార్ రవీందర్ సింగ్**



కరీంనగర్,జూలై 30(వాయిస్ టుడే): నగరంలో రూ.180 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల టెండర్ ప్రక్రియపై మాజీ మేయర్,రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు.ఈ టెండర్ వ్యవహారంలో రూ.40--50 కోట్ల వరకు చేతులు మారాయనే అనుమానాలు ఉన్నాయని,కేవలం కమిషన్ల కోసమే కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు వస్తున్నాయని ఆయన అన్నారు.ప్రజల సౌకర్యం కోసం చేపట్టాల్సిన భారీ ప్రాజెక్టును కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవద్దని ఆయన డిమాండ్ చేశారు.కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం ప్రభుత్వం జిఓ 745 ద్వారా రూ.180 కోట్ల నిధులు కేటాయించిందని,ఇంత భారీ మొత్తంలో ప్రజాధనం ఖర్చు చేస్తున్నప్పుడు టెండర్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు.అయితే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు.ఎక్సెస్ టెండర్‌ను రద్దు చేసి మళ్లీ అదే కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించడంలో ఆంతర్యమేంటని సర్దార్ రవీందర్ సింగ్ ప్రశ్నించారు. రూ.50 లక్షల పనులకు ఒక నిబంధన,రూ.180 కోట్ల పనులకు మరో నిబంధనా? అని ఆయన ప్రశ్నించారు.ఇటీవల రూ.50 లక్షల విలువైన పనుల్లో ఎక్సెస్ కారణంగా జిల్లా కలెక్టర్ టెండర్‌ను రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.అదే నిబంధన భారీ విలువైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ టెండర్‌కు ఎందుకు వర్తించదని నిలదీశారు. గతంలో స్మార్ట్ సిటీ కింద చేపట్టిన పనులను పూర్తి స్థాయిలో పరిశీలించకుండా మళ్లీ అదే కాంట్రాక్టర్‌కు భారీ విలువైన పనులు అప్పగించడం ఏమిటని సర్దార్ రవీందర్ సింగ్ ప్రశ్నించారుగతంలో ఇదే సంస్థపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఫిర్యాదు చేశారని, ఇప్పుడు అదే సంస్థకు మళ్లీ భారీ విలువైన టెండర్ ఎలా దక్కిందని ప్రశ్నించారు.

# తీగలగుట్టపల్లి ఆర్వోబీ పనులను మేయర్,కమిషనర్ ఆకస్మిక తనిఖీ

**కార్పొరేషన్ ఆధ్వర్యంలోనే బీటీ రోడ్డు,కల్వర్టు నిర్మాణానికి నిర్ణయం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశాలతో హుటాహుటిన చర్యలు**



కరీంనగర్,జూలై 30(వాయిస్ టుడే): నగరంలోని తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణ పనుల్లో నెలకొన్న జాప్యం,ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నేపథ్యంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆకస్మికంగా నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇటీవల ఆర్వోబీ సమీపంలోని కల్వర్టులో ఓ వృద్ధురాలు పడిపోయిన ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సంబంధిత ఆర్ అండ్ బీ అధికారులు,కాంట్రాక్టర్లతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్షణ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం న్యూఢిల్లీ నుంచి మేయర్ కొలగాని శ్రీనివాస్‌తో ఫోన్‌లో మాట్లాడి, మున్సిపల్ కార్పొరేషన్ తరఫున అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.దీంతో మేయర్ వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి తాత్కాలిక పరిష్కారంగా బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు.అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,ఏసీపీ విజయ్ కుమార్ ఆర్వోబీ నిర్మాణ ప్రాంతానికి చేరుకుని బీటీ రోడ్డు,కల్వర్టు పరిస్థితిని పరిశీలించారు.ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించిన మేయర్,రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు అందుబాటులో లేకపోయినా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోనే బీటీ రోడ్డు,కల్వర్టు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని నిర్ణయించారు.సంబంధిత అధికారులకు వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్వోబీ నిర్మాణంలో ప్రధాన అడ్డంకి భూసేకరణ జాప్యమేనని వివరించారు.గత ప్రభుత్వ హయాంలో భూసేకరణ పూర్తికాకపోవడంతో పనులు ఆలస్యమయ్యాయని,ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తూ త్వరలో నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపారు.అలాగే ఆర్వోబీ నిర్మాణ సమయంలో ప్రజల రాకపోకలకు ప్రత్యామ్నాయంగా చేపట్టాల్సిన బీటీ రోడ్డు,కల్వర్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఆ పనులు నిలిచిపోయినట్లు అధికారులు వెల్లడించారు.ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వ సేతు బంధన్ పథకం కింద ఆర్వోబీ నిర్మాణానికి అవసరమైన నిధులు పూర్తిగా విడుదల చేసినప్పటికీ పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ కాంట్రాక్టర్‌ను ప్రశ్నించారు. దీనికి స్పందించిన నిర్మాణ సంస్థ ప్రతినిధులు భూసేకరణ ప్రక్రియ పూర్తికాగానే పనులు వేగవంతం చేస్తామని,వచ్చే ఆరు నెలల్లో ఒక వైపు ఆర్వోబీ నిర్మాణాన్ని పూర్తి చేసి, ఒప్పందం ప్రకారం వచ్చే ఏడాదిలోపు మొత్తం ఆర్వోబీ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.అలాగే నగరంలోని పలు డివిజన్లలో వర్షాల ప్రభావానికి గురైన ప్రాంతాలను కూడా మేయర్ పరిశీలించి, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వాల మధ్య నిధుల అంశం ఎలా ఉన్నప్పటికీ నగర ప్రజలు ఇబ్బందులు పడకుండా మున్సిపల్ కార్పొరేషన్ తరఫున అవసరమైన బీటీ రోడ్డు,కల్వర్టు నిర్మాణ పనులను అత్యవసరంగా చేపడతామని స్పష్టం చేశారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,ఏసీపీ విజయ్ కుమార్,సీఐ నిరంజన్ రెడ్డి,ఎస్సై లక్ష్మారెడ్డి,ఆర్అండ్ బీ అధికారులు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# సూపర్ ఎల్ నినోపై అప్రమత్తం చేయాలి



**రిజర్వాయర్లలో నీటిని తాగునీటికి వినియోగించాలి**

**రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలి**

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి**

**జిల్లా ఇంచార్జ్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి శాఖ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**సూపర్ ఎల్ నినో పై వివిధ శాఖల అధికారులతో ఐడీఓసీలో మంత్రుల సమీక్ష.**

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 30(వాయిస్ టుడే): సూపర్ ఎల్ నినో ప్రభావం పై రైతులు, ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి శాఖ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. సూపర్ ఎల్ నినో పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించగా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కునేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో రూపొందించిన పీపీటిని ప్రదర్శించారు. జిల్లా ఎల్ నినో ప్రణాళిక, తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన పోస్టర్ల ను ఆవిష్కరించారు.జిల్లా పరిధి లోని ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయి? వాటి లో నీటిమట్టం? జిల్లా లో ఎన్ని ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు? మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా? విద్యుత్ సరఫరా తదితర అంశాలపై మంత్రి ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి శాఖ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సూపర్ ఎల్ నినో ప్రభావం దక్షిణ భారత దేశంపై ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని వివరించారు. ఇప్పుడు రిజర్వాయర్లలో ఉన్న నీరు తాగునీటికి మాత్రమే వచ్చే ఏడాది జూలై వరకు వినియోగించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.రెండు రోజుల్లో కురిసిన వర్షం పంటలకు కొంత మేలు చేస్తుందని, కానీ పంట పూర్తిగా చేతికి వచ్చే వరకు ఉపయోగపడదని తెలిపారు.గత రెండు నెలలు సరిగా వర్షాలు సరిగా కురవక పంటల సాగు గణనీయంగా తగ్గిందని, వచ్చే నెలలో ఏ పంటలు సాగు చేస్తే మేలో రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరుతడి, స్వల్పకాలిక పంటలు, పప్పు ధాన్యాలు, ఆయిల్ పామ్ సాగు చేసేలా వివరించాలని పేర్కొన్నారు. వాటికి కావలసిన అన్ని విత్తనాలు అందుబాటులో పెట్టాలని సూచించారు. మంచి ప్రణాళిక ప్రకారం వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ముందుకు వెళ్లాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

**ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చూడాలి**

గత ఏడాదితో పోలిస్తే భూ గర్భ జలాలు రెండు మీటర్లకుపైగా లోతులోకి వెళ్ళాయని వెల్లడించారు. జిల్లాలోని అన్ని రిజర్వాయర్లలోని నీరు పంటలకు విడుదల చేసే అవకాశం లేదని, భూ గర్భ జలాల సమాచారం అధికారులు ప్రజలు, రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చూడాలని మంత్రి ఆదేశించారు. తెలంగాణ జలసిరి కింద బోర్ వెల్స్ రీచార్జ్ పనులు, పామ్ పాండ్స్ నిర్మాణ పనులు ముమ్మరంగా చేయించాలని స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. జిల్లాలోని మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని, రిజర్వాయర్ల నీటిని పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పంపింగ్ కోసం కావాల్సిన మోటర్లు అదనంగా సిద్ధంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు.

నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎరువుల కొరత, ఇతర ఇబ్బందులపై వచ్చే అసత్య ప్రచారాలు చేయకుండా చూడాలని సూచించారు. పోలీస్ అధికారులు శాంతి భద్రతల పరిరక్షిస్తూనే ప్రతీ అంశంపై దృష్టి సారించాలని ఆదేశించారు. సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

ఎల్ నినో, పంటల మార్పిడిపై జిల్లాలో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, ఇంచార్జి మంత్రి సూచనలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. జిల్లాలో తాగునీటి సరఫరా కోసం శ్రీ రాజరాజేశ్వర (మిడ్ మానేరు) జలాశయం కీలకమని తెలిపారు. గత ఏడాది జిల్లాలో లక్ష 85 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారని, ఈ ఏడాది ఇప్పటి వరకు 78 వేలు సాగు అయిందని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతు భరోసా అందుతున్న రైతులందరికీ ఈ విషయమై ఫోన్లకు సమాచారం పంపుతున్నామని వెల్లడించారు. ఆగస్టులో సాగు చేసే పంటలపై ఇప్పటికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రైతులకు మరిన్ని సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాకు ఆయిల్ పామ్ 1500 ఎకరాలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 400 ఎకరాలు పూర్తి చేయించామని, మిగతా పురోగతిలో ఉందని వెల్లడించారు. తెలంగాణ జలసిరి కింద జిల్లాలో నీటి సంరక్షణ పనులు పకడ్బందీగా చేస్తున్నామని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**